ఈనాడు చిత్తూరు


సోమవారం 28 ఆగస్టు 2017 16 పేజీలు



11లో

జజ్జనకరి జనారే.. నిమజ్జనం భళారే!

వీధివీధినా మూడు రోజుల పాటు పూజలందుకున్న వినాయకుడు ఆదివారం గంగమ్మ ఒడికి చేరాడు. జిల్లావ్యాప్తంగా గణనాథుల నిమజ్జన వేడుకలు భక్తుల కోలాహలం మధ్య సాగాయి. తిరుపతిలోని వినాయకసాగర్ మార్గం నిమజ్జనానికి తరలివచ్చిన విఘ్నేశ్వరుడి విగ్రహాలు, సందర్శకులతో పోటెత్తింది.



బృహత్ తిరుపతి


సకల వసతులతో కూడిన సర్వ సుందర నగరంగా తిరుపతిని తీర్చిదిద్దే బృహత్ ప్రణాళిక సిద్ధమైంది. అన్నీ శాఖలు దీనిలో మిళితమై తమ పరిధిలో చేపట్టే పనులతో ప్రణాళిక రూపొందించారు. ప్రాథమిక అంచనాలతో కూడిన ప్రత్యేక ముసాయిదా (డ్రాఫ్ట్)ను తిరుపతి నగరపాలక సంస్థ అధికారులు తయారు చేసి పురపాలక శాఖ అనుమతి కోసం పంపారు. ఉన్నతాధికారులు, పురపాలక శాఖ మంత్రి, ముఖ్యమంత్రి పరిశీలన పూర్తయ్యాక దీనికి తుది రూపం రానుంది. మరో నెల రోజుల్లో దీనిపై నోటిఫికేషన్ ఇవ్వడంతో పాటు ప్రజల నుంచి అభ్యంతరాలను తీసుకొని.. తుది నివేదికను డిసెంబరు చివరినాటికి తయారు చేయాలని అధికారులు ఆలోచిస్తున్నారు. ఈనాడు, తిరుపతి

- మాస్టర్‌ప్లాన్ ముసాయిదా సిద్ధం
- నెలరోజుల్లో ప్రకటన, అభ్యంతరాల స్వీకరణ
- భవన నిర్మాణ అనుమతులకు ఇదే ప్రాతిపదిక
- ప్రత్యేక జోన్లు, కారిడార్ల ఏర్పాటు
- డిసెంబరు చివరి నాటికి ఖరారు

తిరుపతి నగర మాస్టర్‌ప్లాన్‌ను 2035వ సంవత్సరం నాటి అవసరాలకు అనుగుణంగా రూపొందించారు. భవిష్యత్తు విజన్‌ను దృష్టిలో పెట్టుకొని, ఇప్పుడున్న తుడా పరిధిలో ఎలాంటి మార్పులు చేయకుండా మాస్టర్‌ప్లాన్ అమలయ్యేలా తయారు చేశారు. ఇక నుంచి తుడా పరిధిలో ఉన్న ప్రాంతాల్లో దీని ప్రకారమే భవన నిర్మాణాలను అనుమతులు ఇస్తారు. బృహత్ ప్రణాళిక తుది నివేదిక ఖరారు అయ్యాక.. దీనిపై పత్రికా నోటిఫికేషన్ ఇస్తారు. తదుపరి మాస్టర్‌ప్లాన్‌పై ప్రజల అభ్యంతరాలుంటే తెలపడానికి అవకాశం ఇస్తారు. ఈ తతంగం పూర్తయ్యాక మాస్టర్‌ప్లాన్ లేఅవుట్‌ల ప్రకారమే తిరుపతి నగరంతో పాటు తుడా పరిధిలో భవన నిర్మాణాలను అనుమతులు ఇస్తారు. ప్లాన్‌లో భాగంగా తిరుపతి నగరంతో పాటు కొన్ని ప్రాంతాల్లో ఉన్న రోడ్లను విస్తరించేలా ప్రణాళిక తయారు చేశారు. ఇందులో కొత్త రోడ్ల ప్రతిపాదనలు చాలా ఉన్నాయి. ఇప్పటి వరకు 60 అడుగుల మేర ఉన్న రోడ్డును 80 అడుగులకు విస్తరించే ఆలోచన ఉంటే.. దాన్ని మాస్టర్‌ప్లాన్‌లో పెడితే ఆ రోడ్డులో కచ్చితంగా 80 అడుగులను వదిలేసిన తర్వాత ఉన్న భవన నిర్మాణ ప్లాన్లకు మాత్రమే అనుమతి ఇస్తారు. దీంతోపాటు కొత్తగా రహదారులు నిర్మించే ప్రతిపాదనలు ఉన్నాయి. ఆయా ప్రాంతాల్లోని భవన నిర్మాణాలకు రోడ్డుకు సంబంధించిన స్థలం వదిలిన తర్వాతే అనుమతులు ఇవ్వాలని నిర్ణయించారు. రోడ్ల విస్తరణ, కొత్త రోడ్ల నిర్మాణం ఎక్కడెక్కడ ఉండబోతుందనేది మాత్రం

... మిగతా 7లో

గౌరీ కుమార.. మయూర విహార



వరసిద్ధి కాణిపాక వినాయక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం రాత్రి మయూర వాహనంపై ఊరేగుతున్న గణనాథుడు - వివరాలు 3లో

రెవెన్యూ నిర్లక్ష్యం..
రిజిస్ట్రేషన్ల వివాదం

- నిషేధిత జాబితా ఇవ్వని ఫలితం
- హైకోర్టు ఆదేశాలూ బేఖాతరు
- అదే అదునుగా అక్రమార్కుల ప్రతాపం



ఈనాడు-తిరుపతి

తిరుపతి రూరల్ మండలం కాలూరుకు చెందిన ఓ వ్యక్తికి అదే గ్రామంలో కొంత స్థలముంది. సర్వే నెంబరు 52/IIసి లోని 0.64 భూమిని తన అల్లుకి అమ్మాడు. రిజిస్ట్రేషన్ నిమిత్తం కార్యాలయానికి వెళ్లిన వీరికి చుక్కెదురైంది. అక్కడి రికార్డుల ప్రకారం ఇది ప్రభుత్వ భూమిగా నమోదై ఉంది. కంగుతిన్న వారు.. తహసీల్దారు నుంచి 'ఇది ప్రైవేటు భూమి' అని ఓ ధ్రువపత్రం పత్రం తీసుకెళ్లారు. తర్వాత కోర్టును ఆశ్రయించారు. తుదకు షరతులతో కూడిన రిజిస్ట్రేషన్ జరిగింది. దీనిపై వివరణ ఇచ్చుకునేందుకు చంద్రగిరి సబ్‌రిజిస్ట్రార్ ఇటీవల న్యాయస్థానానికి హాజరు కావాల్సి వచ్చింది.

ప్రభుత్వ, దేవాదాయ శాఖ, డీకేటీ భూముల పరిరక్షణ కోసం రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను తిరుపతి రెవెన్యూ అధికారులు బేఖాతరు చేస్తున్నారు. జిల్లాలో ఈ కేటగిరీలోకి వచ్చే భూముల వివరాలను సకాలంలో రిజిస్ట్రేషన్ శాఖకు అందజేయక పోవడంతో న్యాయపరమైన చిక్కులు ఎదురవుతున్నాయి. కబ్జాదారులు వివాదాస్పద భూములపై కన్నేసి తమవేనంటూ న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారు. ఉమ్మడి రాష్ట్ర హైకోర్టు 2015లో

... మిగతా 7లో

తితిదే సమన్వయంతో సేవలు

శ్రీవారి బ్రహ్మోత్సవాలపై ఆర్టీసీ ఆర్ఎం సమీక్ష

తిరుపతి(ఆర్టీసీ), న్యూస్‌టుడే: తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని తిరుపతి - తిరుమల మధ్య నడపనున్న ఆర్టీసీ సర్వీసులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ఆదివారం ఆర్ఎం. వి.నాగశివుడు డీఎంలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తిరుమల ఘాట్‌రోడ్డులో సర్వీసులు నడిపే డ్రైవర్లకు శిక్షణ, బయట ప్రాంతాల నుంచి రప్పించాల్సిన బస్సులు, సిబ్బంది తదితర అంశాలపై సమీక్షించారు. సెప్టెంబర్ 23వ తేదీన ప్రారంభం కానున్న శ్రీవారి బ్రహ్మోత్సవాలలో ప్రతిరోజూ తిరుపతి-తిరుమల మధ్య 80 వేల నుంచి 1.20 లక్షల మంది భక్తులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే అవకాశం ఉందని అంచనా వేశారు. గరుడోత్సవం

... మిగతా 7లో

పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు

జిల్లాకు 8.32 లక్షల డోసుల సూది మందు

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే : పశుసంవర్ధక శాఖ జిల్లాలో పశువులకు 24వ విడత గాలికుంటు వ్యాధి టీకాలు వేసే కార్యక్రమాన్ని శనివారం (ఈనెల 26న) ప్రారంభించింది. సెప్టెంబరు 25వ తేదీ వరకు కొనసాగనుంది. ప్రభుత్వం జిల్లాకు 8,32,100 డోసుల మందును కేటాయించగా.. పశుసంపద అనుగుణంగా జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులకు డివిజన్, మండలాలకు సరఫరా చేశారు. జిల్లా వ్యాప్తంగా నెల రోజుల్లో పశువులన్నింటికీ టీకాలు వేసి లక్ష్యాన్ని అధిగమించాలని జిల్లా అధికారులు మండల పశువైద్యాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే టీకాలు వేసిన పశువు, సంబంధిత పాడి రైతు వివరాలను తప్పనిసరిగా ట్యాబ్‌ల సహాయంతో అంతర్జాలంలో నమోదు చేయాల్సి ఉంది..

వ్యవసాయంలో నష్టాలు అధికమవడంతో ఎక్కువ శాతం మంది రైతులు సాగును వదిలి పశుపోషణను ఎంచుకున్నారు. అన్నదాతలకు పశుపోషణే జీవనాధారంగా మారింది. జిల్లాలో 10.05 లక్షల పశువులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పాడి పరిశ్రమ అభివృద్ధి, పాడి రైతుల ఆర్థిక భరోసాకు ప్రత్యేక దృష్టి సారించింది. 2013లో తమిళనాడు, కర్ణాటక సరిహద్దు ప్రాంతాల్లోని పశువులకు గాలికుంటు వ్యాధి సోకడంతో మృత్యువాతపడ్డాయి. వ్యాధి నివారణకు కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏటా రెండు దఫాలు ఉచితంగా టీకాలు వేసే కార్యక్రమం చేపట్టింది. ఇందులో భాగంగా ఈ ఏడాది రెండో దఫాగా శనివారం జిల్లాలోని బి.కొత్తకోట మండలం కాచిపల్లి గ్రామంలో పశువ్యాధి నిర్ధరణ ప్రయోగశాల కేంద్రం ఉపసంచాలకులు డాక్టర్ రామచంద్ర గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు కార్యక్రమాన్ని ప్రారంభించారు.



ప్రమాకరమైన వ్యాధి

పాడి పశువుల యజమాన్యంలో ఆరోగ్య సంరక్షణ అతి ముఖ్యమైంది. పశువులు అంటువ్యాధులకు గురైనప్పుడు పాల ఉత్పత్తి పడిపోవడమే కాకుండా కొన్ని సందర్భాల్లో పశు మరణాలు సంభవించి రైతుకు ఆర్థిక నష్టం కలుగుతుంది. పశువులకు సోకే అంటు వ్యాధుల్లో గాలికుంటు వ్యాధి ప్రమాదకరమైంది. వైరస్ వల్ల సోకే ఈ వ్యాధి వల్ల పశువుల నోటిలో, కాళ్లలో పుండ్లు ఏర్పడి మేత మేయకపోవడం వల్ల, నడవలేకపోవడం తదితర ఇబ్బందులకు గురై నీరసించిపోతాయి. పాల ఉత్పత్తి గణనీయంగా పడిపోతుంది. నిర్లక్ష్యం చేస్తే సంకరజాతి పశువులు మరణించే అవకాశం ఉంది. మూడు నెలలు వయస్సు పైబడిన పశువులన్నింటికి టీకాలు వేయించాలి.

నిర్లక్ష్యం చూపకండి: వెంకట్రావు, జేడీ

గాలికుంటు వ్యాధి టీకాలు వేయడంలో అధికారులు నిర్లక్ష్యం చూపితే చర్యలు తప్పవని పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు వెంకట్రావు తెలిపారు. టీకాలు వేస్తే పాల దిగుబడులు తగ్గిపోతాయనే అపోహలను రైతులను విడనాడాలన్నారు. విధిగా అంతర్జాలంలో నమోదు నమోదు చేయాలని చెప్పారు. గాలికుంటు వ్యాధి నిర్మూలనే లక్ష్యంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పాడి రైతులు సకాలంలో పశువులకు ఉచితంగా టీకాలు వేయించుకుని పశువైద్యాధికారులకు సహకరించాలని కోరారు.. ఒక్క పశువు కూడా తప్పి పోకుండా పూర్తి స్థాయిలో టీకాలు వేయాలని పశువైద్యాధికారులకు ఆయన తెలిపారు.



కాచిపల్లెలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

పొరుగు 'గాలి' సోకకుండా..

- 16 చెక్‌పోస్టుల ఏర్పాటు
- తమిళనాడు, కర్ణాటక నుంచి గాలికుంటు వ్యాధి సంక్రమణం
- పశు సంవర్ధక శాఖ నివారణ చర్యలు

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: పశువుల ద్వారా కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి జిల్లాలోకి గాలికుంటు వ్యాధి సోకకుండా నివారించేందుకు సరిహద్దుల్లో 16 పశు సంవర్ధకశాఖ చెక్‌పోస్టులను ఏర్పాటు చేస్తున్నామని జిల్లా పశువ్యాధి నిర్ధారణ కేంద్రం(చిత్తూరు) డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రామచంద్ర తెలిపారు. బి.కొత్తకోట మండలం బీరంగి పంచాయతీ కాచిపల్లెలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డీడీ మాట్లాడుతూ 'సిబ్బందితో పాటు పశుమిత్రలు చెక్‌పోస్టులో ఉంటూ.. పక్క రాష్ట్రాల నుంచి వచ్చే పశువులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే జిల్లాలోకి అనుమతిస్తారు. తద్వారా గాలికుంటు నివారణ చర్యలు చేపట్టామ'ని వివరించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 9.37లక్షల పశువులకు టీకాలను వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, బ్రూసెల్లియస్ వ్యాధి నివారణ కోసం జూన్ నెలలో పశువులకు టీకాలను వేశామని చెప్పారు. పచ్చిగా ఉన్న పాలు, మాంసం, కోడిగుడ్లను తినడం వల్ల క్షయతో పాటు ఇతరవ్యాధులు మనుషులకు సోకే ప్రమాదం ఉంది. ఈ విషయాన్ని ప్రజలు గుర్తించి అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. బ్రూసెల్లియస్ పశువుల ద్వారా మనుషులకు సోకితే ఒంటి నొప్పులు అధికమవుతాయని, మగవాళ్లకు సంతానం కలిగే అవకాశాలు దెబ్బతీస్తుందని చెప్పారు. పశువుల ద్వారా మనుషులకు వ్యాప్తి చెందే వ్యాధుల పట్ల పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలని డీడీ కోరారు. స్థానిక మండల పశువైద్యాధికారి డాక్టర్ హేమంత్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

సూక్ష్మసేద్యం సమస్యలపై

ప్రత్యేక విభాగం

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే : సూక్ష్మసేద్యం పథకం, రాయితీలకు సంబంధించి రైతులకు ఎదురయ్యే సమస్యలు, సలహాలు, సూచనల కోసం జిల్లా కార్యాలయంలో ప్రత్యేక సూక్ష్మసేద్యం విభాగాన్ని(సెల్)ను ఏర్పాటు చేశామని ఆ శాఖ పథక సంచాలకులు విద్యాశంకర్ తెలిపారు. ప్రత్యేక విభాగంలో రైతులకు ఇద్దరు ఇంజినీర్లు అందుబాటులో ఉంటూ (సెల్ నంబర్లు:79950 09971, 79950 09973) వివరిస్తారన్నారు. 2016-17, 2017-18సంవత్సరాల్లో ఇంతవరకు మంజూరు ఉత్తర్వులు పొందిన రైతులకు జీఎస్టీ నిబంధనల మేరకు రైతులపై ఎటువంటి భారం పడదని చెప్పారు. సత్వరమే రైతులు ట్రెంచింగ్ పూర్తిచేసి పరికరాలు అమర్చుకోవాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ట్రెంచింగ్ పూర్తిచేసిన వారికే డ్రిప్ పరికరాలు సరఫరా చేయబడుతుందన్నారు. డ్రిప్ పరికరాలు అమర్చడం, సరఫరాకు రైతులు ఎటువంటి నగదు చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఎవరైనా అడిగినట్లైతే తక్షణమే తమకు తెలియజేయాలని చెప్పారు. 2016-17లో ఇంతవరకు 25,849 మంది రైతులకు 25,243 హెక్టార్లలో డ్రిప్ పరికరాలు అమర్చామని, 900 హెక్టార్లకు గాను 893 మంది రైతులకు పరికరాలు సరఫరా చేశామని, ట్రెంచింగ్ లేకపోవడంతో అమర్చలేదన్నారు. రైతులందరూ సూక్ష్మసేద్యం రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ముఖ్యమంత్రిపై ముఖ పుస్తకంలో అసభ్యకర షేరింగ్

వి.కోట పోలీసుల అదుపులో యువకుడు

వి.కోట, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిపై అసభ్యకరమైన పోస్టింగ్‌ను ముఖపుస్తకం (ఫేస్‌బుక్)లో షేర్ చేసినందుకు ఓ యువకుడిని వి.కోట పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ సంఘటన మండలంలో గత రెండు రోజులుగా నలుగుతోంది. మండల పరిధిలోని మోట్లపల్లె గ్రామానికి చెందిన శశికుమార్‌రెడ్డి బెంగళూరులో పని చేస్తున్నారు. కొద్దిరోజుల క్రితం ముఖ్యమంత్రికి సంబంధించిన అసభ్యకర పోస్టింగ్‌ను ఆయన ముఖపుస్తకంలో షేర్ చేశారు. ఈ విషయాన్ని గుర్తించిన కొందరు ముఖ్యమంత్రి అభిమానులు స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో శశికుమార్‌రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకొని రెండు రోజులుగా విచారిస్తున్నారు. విషయం తెలుసుకున్న వైకాపా శ్రేణులు సామాజిక మాధ్యమంలో భావ ప్రకటన స్వేచ్ఛను తెదేపా నాయకులు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఓ యువకుడిని గత రెండు రోజులుగా పోలీసులు నిర్బంధించడంపై మండిపడుతున్నారు. వైకాపా, జగన్‌లపై అసభ్యకరంగా పోస్టులు చేసిన ముగ్గురిపై వారూ స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

జిల్లాలో 67 మి.మీ. అధిక వర్షపాతం

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే : ఎట్టకేలకు ఆగస్టు నెల జిల్లా రైతాంగానికి అనుకూలంగా మారింది. నైరుతి రుతుపవనాలు, అల్పపీడనం ప్రభావంతో జిల్లాలో ఈ నెల ప్రారంభం నుంచి ప్రతి రోజు వర్షం కురిసింది. ఈ నెలలో సాధారణ వర్షపాతం 117.4 మి.మీటర్లు కాగా ఇప్పటివరకు 67.0 మి.మీటర్లు అధికంగా కురిసి 190.3 మి.మీటర్లుగా నమోదైంది. అల్పపీడన ద్రోణి ప్రభావంతో శనివారం రాత్రి జిల్లాలోని 29 మండలాల్లో ఓ మోస్తరు నుంచి తేలికపాటి వర్షం కురిసింది. మండలాల వారీగా వర్షపాతం వివరాలిలా ఉన్నాయి. పాకాల మండలంలో 26.4 మి.మీటర్లు, వెదురుకుప్పం 25.4, నారాయణవనం 21.8, పుత్తూరు 20.6, మదనపల్లె 20.0, యాదమరి 17.6, సోమల 15.2, గుడిపాల 14.8, నాగలాపురం 14.6, విజయపురం 14.2, నగరి 12.8, కార్వేటినగరం 12.6, బంగారుపాళ్యం 12.2, ఎస్ఆర్‌పురం 11.6, చౌడేపల్లె 9.2, పెద్దపంజాణి 8.8, వాల్మీకిపురం 8.4, నింద్ర, సదుం, ఐరాల 8.2, పెనుమూరు 7.0, బి.కొత్తకోట, పాలసముద్రం 6.2, చిత్తూరు మండలంలో 5.0 మి.మీటర్ల వర్షం కురవగా.. మిగిలిన మండలాల్లో తేలికపాటి వర్షపాతం నమోదైంది.

అతివేగం తెచ్చిన అనర్థం

లారీ కిందపడి విద్యార్థి దుర్మరణం



మృతుడు గౌరిశంకర్ (పాతచిత్రం)

మదనపల్లె (నేరవార్తలు), న్యూస్‌టుడే : అతివేగం వల్ల ఓ విద్యార్థి లారీ కింద పడి దుర్మరణం చెందాడు. ఈ సంఘటన మదనపల్లె గ్రామీణ మండలంలో శనివారం రాత్రి జరిగింది. పోలీసుల కథనం మేరకు.. పుంగనూరు మండలం చంద్రమాకులపల్లెకు చెందిన దామోదర్, సరస్వతి కుమారుడు గౌరి శంకర్(14) మదనపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. వినాయక చవితి పండుగ సందర్భంగా అవసరమైన పూజా సామగ్రి తీసుకొచ్చేందుకు శనివారం రాత్రి అదే గ్రామానికి చెందిన లోకేష్ (20), రెడ్డికుమార్ (15)తో కలసి ద్విచక్రవాహనంలో మదనపల్లెకు బయలుదేరారు. మదనపల్లె గ్రామీణ మండలం బసినికొండ పంచాయతీ డ్రైవర్స్ కాలనీ మలుపు వద్ద ఎదురుగా వస్తున్న లారీని తప్పించబోయి ద్విచక్రవాహనం అదుపుతప్పి పడిపోయారు. ఈ ప్రమాదంలో లోకేష్, రెడ్డికుమార్ రోడ్డుకు ఎడమవైపునకు పడిపోగా, గౌరిశంకర్ రోడ్డుకు కుడివైపునకు పడిపోయాడు. అదే సమయంలో లారీ రావడంతో అతని తలమీదుగా లారీ టైర్లు పోవడంతో గౌరిశంకర్ తల నుజ్జునుజ్జయి అక్కడికి అక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మదనపల్లె రూరల్ ఎస్సై సునీల్‌కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు. గౌరిశంకర్ మృతి చెందిన విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఆసుపత్రి వద్దకు చేరుకుని కన్నీటి పర్యంతమయ్యారు. లారీ చోదకునిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

వివాహిత ఆత్మహత్య

సదుం, న్యూస్‌టుడే : భర్త వేధింపులు తాళలేక ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఆదివారం మండలంలోని గొంగివారిపల్లె పంచాయతీ దొడ్డివారిపల్లెలో వెలుగుచూసింది. ఎస్సై నాగరాజు కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. కడప జిల్లా సంబేపల్లి మండలం శెట్టిపల్లెకు చెందిన దామోదర్‌రెడ్డి, చంద్రకళ దంపతుల కుమార్తె పల్లవి(28)కి సదుం మండలం గొంగివారిపల్లె పంచాయతీ దొడ్డివారిపల్లెలోని రవీంద్రనాథరెడ్డి, సంపూర్ణమ్మ దంపతుల కుమారుడు హరికిషోర్‌కుమార్‌రెడ్డితో 2014లో వివాహమైంది. హరికిషోర్‌కుమార్‌రెడ్డి పూతలపట్టులోని ఓ ప్రైవేటు విద్యాసంస్థలో అధ్యాపకుడిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. దొడ్డివారిపల్లెలోనే నివాసం ఉంటూ రోజూ విధులకు వెళ్లి వస్తున్నాడు. వీరి కాపురం కొన్నాళ్లపాటు సజావుగా సాగింది. భర్త గత కొంతకాలంగా అదనపు కట్నం కోసం వేధిస్తున్నాడని, వేధింపులు తాళలేక పల్లవి శనివారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో విషగుళికలు మింగిందని ఎస్సై చెప్పారు. స్థానికులకు ఈ విషయం తెలిసి ప్రైవేటు వాహనంలో సదుం ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలోనే మృతి చెందినట్లు ఆయన తెలిపారు. మృతురాలి తల్లి చంద్రకళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలు దర్యాప్తులో తేలాల్సి ఉందన్నారు. కాగా తమ బిడ్డ ఆత్మహత్య చేసుకునేంత పిరికిది కాదని భర్తే హత్యచేసి ఉంటాడని మృతురాలి తల్లి చంద్రకళ, కుటుంబసభ్యులు అనుమానం వ్యక్తం చేశారు. తహసీల్దార్ హనుమాన్‌నాయక్ ఆధ్వర్యంలో శవపంచనామా నిర్వహించి పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని పీలేరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.



మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్సై నాగరాజు, తహసీల్దార్ హనుమాన్‌నాయక్ తదితదిరులు



మృతురాలు పల్లవి


గజగమనా... ఉమాతనయా... దయాహృదయా..



శోకాలు బాపే శాకాంబరి: కూరగాయలతో రూపొందించిన వినాయకుడి రూపం

కరివదనా.. విరినయనా..
వరఅభయా.. దయాహృదయా..
గజగమనా.. గరికప్రియా..
ఉమాతనయా... ఉజ్వలనా
కరుణామయా..
కాణిపాక వినాయకా
ఏకదంతా.. వక్రతుండా..
అనిలాసురసంహారా..
మయూర వాహన విహారా..
బ్రహ్మోత్సవ దేవా..
వీర విఘ్నేశా
మా హారతులు అందుకోవా
మమ్ము ఆదుకోవా..
మమ్మేలుకోవా!

నెమలి వాహనంపై కనువిందు చేసిన వరసిద్ధుడు



పురవీధుల్లో ఊరేగుతున్న సిద్ధిబుద్ధి సమేత వరసిద్ధి వినాయకస్వామి

న్యూస్‌టుడే, కాణిపాకం



కాణిపాక వరసిద్ధ వినాయకుడి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.... రెండో రోజైన ఆదివారం రాత్రి సిద్ధిబుద్ధి సమేతుడైన స్వామివారు నెమలి వాహనాన్ని అధిరోహించారు. వీధుల్లో విహరిస్తూ భక్తులను తరింప చేశారు. మయూర వాహన సేవకు కాణిపాకం, చినకాంపల్లె, కొత్తపల్లె, చిగరపల్లె, అగరంపల్లె, వడ్రాంపల్లె, దామరగుంట, కురప్పపల్లెలకు చెందిన రెడ్డి వంశస్థులు ఉభయదారులుగా వ్యవహరించారు. అంతకు ముందు ఉదయం స్వామివారి మూలవిగ్రహానికి భక్తిశ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా పంచామృతాభిషేకం నిర్వహించారు. ధూప, దీప నైవేద్యాలను సమర్పించి ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు. స్వామివారికి ఉదయం ఘనంగా గ్రామోత్సవం నిర్వహించారు. అష్టదిక్పాలకులకు నైవేద్యం సమర్పించి, స్వామివారి త్రిశూలాన్ని ఊరేగించారు. రాత్రి వాహన సేవకు ముందు ఆలయ అలంకార మండపంలో స్వామివారి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో పెనుమాక పూర్ణచంద్రరావు, ఏసీ వెంకటేష్, ఏఈవోలు కేశవరావు, రవీంద్రబాబు, సూపరింటెండెంట్లు స్వాములు, ప్రసాద్, ఆలయ ఇన్‌స్పెక్టర్లు రమేష్, మల్లికార్జున పాల్గొన్నారు. ఆలయ ఆస్థాన మండపంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. నేడు స్వామివారికి మూషిక వాహన సేవ జరగనుంది.



బొజ్జగణపతికి నృత్యహారతి

యాగమూర్తికి నిత్య పూజలు




కాణిపాకం, న్యూస్‌టుడే: బ్రహ్మోత్సవాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా.. ఉత్సవాలు సక్రమంగా జరిగేందుకు ఆలయంలో ప్రత్యేకంగా యాగశాలను ఏర్పాటు చేశారు. ఇక్కడ యాగమూర్తిని ప్రతిష్ఠించి ఉదయం, సాయంత్రం నిత్యపూజలు, హోమాలు ఆలయ ప్రధాన అర్చకులు ధర్మేశ్వరగురుకుల్ నిర్వహిస్తున్నారు. యాగశాల ఏర్పాటుకు ముందు ఉత్సవాల నిర్వహణ బాధ్యతను తీసుకొంటున్నట్లు... స్వామివారి వద్ద కంకణధారులు అయ్యారు. స్వామివారి ధ్వజస్తంభం, మూషిక వాహనం, స్వామివారి మూలవిగ్రహం, ఈవో, ప్రధాన అర్చకులు కంకణాలు ధరించారు. ఉదయం, సాయంత్రం యాగమూర్తికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేస్తున్నారు.



కోలాటం.. భక్తజన ఆరాటం: వాహన సేవ ముందు భక్తుల కోలాటాలు

నాడు..



40 సంవత్సరాల క్రితం కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయ విమాన గోపురం

ఈనాడు



ప్రస్తుతం ఆలయ విమాన గోపురం



వినాయక.. నాట్యడోలిక..

బ్రహ్మోత్సవాల్లో 'ఈనాడు'

కాణిపాకం, న్యూస్‌టుడే

పగలు: అభిషేకం

రాత్రి: మూషిక వాహనం

ఉభయదారులు: కాణిపాకం, తిరువణంపల్లె, అగరంపల్లె, పట్నం, వడ్రాంపల్లె, కొత్తపల్లె, చినకాంపల్లె గ్రామాలకు చెందిన విశ్వకర్మ వంశస్థులు.

ఆస్థాన మండపంలో..

- ఉదయం 10-12 గంటల వరకు హంసానందగిరి స్వామి, ఎర్రెపల్లె వారితో ధార్మికోపన్యాసం
- ఉదయం 12-2 గంటల వరకు ఎస్. ఉషారాణి, కటికపల్లె, భాగవతారిణితో హరికథ
- మధ్యాహ్నం 2-4 గంటల వరకు లక్ష్మీమేఘన, సాయి రమ్య, హైదరాబాద్ వారితో భక్తి గీతాలాపన
- సాయంత్రం 4-6 గంటల వరకు సుధశ్రీ, విజయవాడ వారితో కూచిపూడి, భరతనాట్య ప్రదర్శన
- రాత్రి 6-8 గంటల వరకు బి. కేశవి వారితో కూచిపూడి, భరతనాట్య, ప్రదర్శన
- రాత్రి 8-11 గంటల వరకు వేంకట నటరాజ నాటక కళామండలి, తిరుపతి వారితో పౌరాణిక నాటక ప్రదర్శన
- రాత్రి 11-2 గంటల వరకు కోదండపాణి, వెదళ్లచెరువు వారి బృందంతో పౌరాణిక నాటకం

నేడు వరసిద్ధుడికి పట్టువస్త్రాలు సమర్పణ

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: కాణిపాకం వరసిద్ధి వినాయకుని బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ముక్కంటి ఆలయం తరపున వినాయకస్వామికి పట్టువస్త్రాలను సమర్పించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఏటా ఇస్తున్న విధంగానే ఈ ఏడాది ఇక్కడి ఆలయం నుంచి పట్టువస్త్రాలను తీసుకెళ్లి గణనాథునికి అందజేయనున్నట్లు వివరించారు.

2నుంచి ముక్కంటికి పవిత్రోత్సవాలు

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వచ్చే నెల 2వ తేదీ నుంచి పవిత్రోత్సవాలు ప్రారంభించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. అయిదురోజుల పాటు నిర్వహించే ఈ ఉత్సవాలను పురస్కరించుకుని రెండో తేదీ శనివారం ఉదయం 8.45గంటలకు శ్రీ-కాళ-హస్తులతో బాటు భరద్వాజ మహర్షికి విశేష పూజలు, ప్రత్యేక అభిషేకాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. అయిదురోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో రోజూ వ్రతచరి, ఉపచార పూజలు నిర్వహించడం.. పూర్ణాహుతి కార్యక్రమాలు ఉంటాయన్నారు. అయిదో తేదీ రాత్రి స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక ఊంజల్‌సేవ మహోత్సవం నిర్వహిస్తారు. ఆరో తేదీ రాత్రి పంచమూర్తుల ఊరేగింపు మహోత్సవం నిర్వహించనున్నట్లు వివరించారు.

వినాయక లడ్డూ @ 1.36 లక్షలు

గుండిశెట్టిపల్లె (శాంతిపురం), న్యూస్‌టుడే: మండల పరిధిలోని సొన్నేగానిపల్లె పంచాయతీ గుండిశెట్టిపల్లెలో వినాయక చవితి ఉత్సవాలను మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ఠ, పూజల్లో నైవేద్యంగా సమర్పించిన లడ్డూ ప్రసాదాన్ని ఆదివారం రాత్రి వేలం వేశారు. స్థానిక సర్పంచి కళావతి భర్త నారాయణప్ప ప్రసాదాన్ని రూ.1.36 లక్షలకు సొంతం చేసుకున్నారు. అనంతరం విగ్రహ నిమజ్జనం ఊరేగింపు నిర్వహించారు. సమీప చెరువులో నిమజ్జనం చేశారు. అంతకుముందు మధ్యాహ్నం యువతకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ తదితర పోటీలను, మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. ఉట్లమాను అధిరోహణ కార్యక్రమంలో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



లడ్డూ ప్రసాదాన్ని రూ.1.36 లక్షలకు పాడుకున్న నారాయణప్ప, పక్కన గ్రామ పెద్దలు, యువకులు

తిరుపతి



సమావేశంలో మాట్లాడుతున్న భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్యాంకిషోర్

భాజపాను బలోపేతం చేద్దాం

తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: పేదప్రజల అభివృద్ధి కోసం గత మూడు సంవత్సరాలుగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రచారం చేయడంతోపాటు పార్టీని పటిష్ఠం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జమ్ముల శ్యాంకిషోర్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. స్థానిక జిల్లా భాజపా కార్యాలయంలో ఆదివారం జిల్లాలోని బూత్ కమిటీల ఏర్పాటు, వివిధ మోర్చాల పనితీరుపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2019 ఎన్నికలు లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని కోరారు. పార్టీ అనుబంధ విభాగాలైన వివిధ మోర్చా కమిటీలు చురుగ్గా పాల్గొని ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా పోలింగ్ బూత్ కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా జిల్లాలోని మొత్తం పోలింగ్ బూత్ కమిటీలు పూర్తి చేయాలని కోరారు. సమావేశంలో భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఉమ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కృష్ణమనాయుడు, రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు రాజేంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్, జిల్లా ప్రచార కార్యదర్శి గోపినాథ్‌రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, యువ మోర్చా అధ్యక్షుడు లోకేష్, ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం యాదవ్, భాజపా నగర అధ్యక్షుడు వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అసిస్టెంట్ కమిషనర్లు శ్రీనివాసులు నాయుడు, వరలక్ష్మీ

శ్రీవారి ఫర్నిచర్ షోరూం ప్రారంభం

తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: చంద్రగిరి రోడ్డు వ్యవసాయ కళాశాల ఎదురుగా అతిపెద్ద టేకు, వుడ్ మెగా షోరూం ఆదివారం ప్రారంభమైంది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సేల్స్‌ట్యాక్స్ అసిస్టెంట్ కమిషనర్ టి.శ్రీనివాసులు నాయుడు హాజరై శ్రీవారి ఫర్నిచర్ షోరూంను ప్రారంభించారు. అతిథులుగా సేల్స్‌ట్యాక్స్ అసిస్టెంట్ కమిషనర్లు వరలక్ష్మీ, శ్రీధర్ విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు.

అమ్మవారి సేవలో ఈనాడు: ఉదయం 5.00-5.30: సుప్రభాతం 5.30-6.00: సహస్రనామార్చన, 6.00-7.00: నిత్యార్చన, 7.00-8.00: మొదటి గంట, నైవేద్యం, 10.30-12.00: కల్యాణోత్సవం, 8.00-6.00: సర్వదర్శనం, 5.00-6.00: ఊంజల్‌సేవ, 6.00-7.00: రాత్రిగంట, నైవేద్యం, 7.00-8.45: సర్వదర్శనం, 9.00: ఏకాంతసేవ **-న్యూస్‌టుడే, తిరుచానూరు**

అక్రమార్కులపై.. నిఘా నేత్రం!



అలిపిరి కేంద్రం వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న సీవీఎస్‌వో రవికృష్ణ

- విరివిగా నిషేధిత వస్తువులు స్వాధీనం
- నూతన ప్రణాళికలతో ముందడుగు
- విజిలెన్స్ తనిఖీలతో అలిపిరిలో తగ్గిన అక్రమాలు

తిరుమల, తిరుపతిలోని దళారీలు, అసాంఘిక శక్తుల ఆటకట్టిస్తూ తితిదే నిఘా, భద్రతా విభాగం చేపట్టిన సంస్కరణలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. తిరుపతి అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద ఇటీవల వరుసగా పట్టుబడుతున్న గంజాయి, మద్యం, గుట్కాలు, బీడీలు, సిగరెట్లు తదితర వస్తువులే ఇందుకు నిదర్శనం. అలాగే నెలరోజుల్లోనే మహారాష్ట్రకు చెందిన వారి నుంచి మూడుసార్లు తుపాకులు, వాటి గుండ్లు స్వాధీనం చేసుకున్నారు. తనిఖీ కేంద్రంలో సిబ్బందికి విశ్రాంతి ఇస్తూ.. తనిఖీలను మరింత శ్రద్ధగా చేసేలా అధికారులు ప్రోత్సహిస్తున్నారు. వసతి సముదాయాల్లో సీసీ కెమెరాల నిఘా పెంచడంతో దొంగలు పట్టుబడుతున్నారు.

- న్యూస్‌టుడే, తిరుపతి(తితిదే)

తిరుమల పుణ్యక్షేత్రంలో మద్యం, మాంసం, గుట్కాలు నిషేధం. ఆయుధాలు తదితర వస్తువులను తీసుకురాకూడదు. ఈ విధానం కొన్నేళ్లుగా తితిదే అమలు చేస్తోంది. కొందరు భక్తుల అవసరాలను ఆసరాగా చేసుకుని వివిధ మార్గాల్లో నిషేధిత వస్తువులను తిరుమలకు దొడ్డిదారిన తరలించి భక్తులకు అధిక ధరలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నాయి. గతంలో అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద అరకొరగా తనిఖీలు చేసి భక్తులను పంపించేవారు. ఇటీవల తితిదే సీవీఎస్‌వో బాధ్యతలు స్వీకరించిన ఎ.రవికృష్ణ, అలిపిరి ఏవీఎస్‌వోగా నియమితులైన డి.డి గంగరాజు తీసుకున్న చర్యలతో పెద్దమొత్తంలో నిషేధిత వస్తువులు, ఆయుధాలను స్వాధీనం చేసుకుంటున్నారు. కొందరు తెలియక తీసుకొచ్చిన నిషేధిత వస్తువులను స్వాధీనం చేసుకుని విడిచి పెడుతుండగా.. మరి కొందరు భక్తుల ముసుగులో తిరుమలకు నిషేధిత వస్తువులు, ఆయుధాలను తీసుకొచ్చి నిఘా, భద్రతా విభాగానికి అడ్డంగా దొరికిపోతున్నారు.

సంస్కరణలు

అలిపిరి తనిఖీ కేంద్రంలో నిషేధిత వస్తువులు కట్టడి చేయడంతోపాటు.. తిరుమలకు ఉన్న రెండు కాలిబాట మార్గాలు, స్థానికాలయాలు, వసతి గృహాలలో దొంగతనాలు, చోరీలు కట్టడికి ఏవీఎస్‌వో గంగరాజు నూతన సంస్కరణ తీసుకొచ్చారు. అలిపిరి తనిఖీ కేంద్రంలో 8 గంటల పాటు విధులు నిర్వహించే సిబ్బంది నీరసించే పరిస్థితిని గమనించి వారికి గంటకో సారి విశ్రాంతి ఇచ్చి తదుపరి 10 నిమిషాల వ్యవధిలో మరో విభాగంలో విధులకు పంపిస్తున్నారు. సీసీటీవీ, బ్యాగ్ స్కానర్లు విభాగాల్లో పనిచేసే సిబ్బంది ఎక్కువ సమయం వాటిని చూడటం వలన కలిగే నష్టాలు నియంత్రించడానికి గంటకోసారి మరో వ్యక్తి అక్కడ విధులు నిర్వహించేలా చేస్తున్నారు. ఇలా చేయడం ద్వారా పనిలో ఏకాగ్రత పెరగడమే కాదు ప్రశాంతమైన మనసుతో విధులు నిర్వహిస్తూ అక్రమాలు వెలుగులోకి తెస్తున్నారు.

వసతి సముదాయాల్లో దొంగతనాల కట్టడి

సుదూర ప్రాంతాల యాత్రికుల సౌకర్యార్థం తిరుపతిలోని బస్టాండు, రైల్వేస్టేషన్ వద్ద తితిదే నిర్మించిన విష్ణునివాసం,



విష్ణునివాసంలో సిబ్బంది తనిఖీలు



తనిఖీల్లో పాల్గొన్న మహిళా సిబ్బంది

శ్రీనివాసం, మాధవం వసతి సముదాయాల్లో అధికంగా దొంగతనాలు జరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇందులో ఇంటి దొంగలైన కొందరు సెక్యూరిటీ సిబ్బంది ప్రోత్సాహంతో దొంగతనాలు జరిగేవని భక్తులు ఆరోపించే వారు. ఇలాంటి వన్ని పరిగణలోని తీసుకుని వాటిని అరికట్టేందుకు సీసీ కెమెరాలకు మరమ్మతులు చేయించారు. అవసరమైన చోట కొత్త సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించారు. అదేవిధంగా ప్రతి షిఫ్ట్‌కు హాజరైన సిబ్బంది అన్ని రూములు, లాకర్ల వద్ద తనిఖీలు నిర్వహించి అనుమానితులను విచారించి పట్టుకునేలా చర్యలు చర్యలు తీసుకున్నారు. ఇలా గత తొమ్మిది నెలలుగా ప్రతిరోజూ అనేకమంది దొంగలను పట్టుకున్న సంఘటనలు ఉన్నాయి. అలాగే రెండు నడకమార్గాల్లో ఐడీ పార్టీలు సాధారణ వ్యక్తులుగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. వీరి ద్వారా ఇప్పటికి సుమారు పది మంది వరకు దొంగలు దొరికారు. వీరిని సంబంధిత పోలీసులకు అప్పగిస్తున్నారు.

సిబ్బంది కొరత

శ్రీనివాసం, విష్ణునివాసం, మాధవం, ఆలయాలు తదితర ప్రాంతాల్లో సిబ్బంది కొరత వేధిస్తోంది. పదిమంది విధులు నిర్వహించాల్సి ఉండగా కేవలం ఆరుగురే ఉన్నారు. దీంతో తనిఖీలు, సీసీ కెమెరాలు, లగేజీ తనిఖీలు, ఐడీ పార్టీలు సరిపోక ఇబ్బంది పడుతున్నారు. దొంగలను గుర్తించడానికి సీసీ కెమెరాలు అవసరం. గతంలో విష్ణునివాసంలో 21 కెమెరాలు ఉండగా ప్రస్తుతం 12 ఏర్పాటు చేశారు. మరో 5 అవసరం ఉంది. శ్రీనివాసం, మాధవంలో గతంలో 14 సీసీ కెమెరాలు ఉన్నాయి. ప్రస్తుతం 24 ఏర్పాటు చేశారు. మూడు కెమెరాలు అవసరం. తితిదే నిఘా, భద్రత విభాగం అవసరమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు, తక్కువగా ఉన్న సిబ్బందిని పెంచడానికి చర్యలు తీసుకుంటే మరింత సత్ఫలితాలు అందే అవకాశం ఉంది. దొంగతనాలు, అక్రమంగా తరలిస్తున్న నిషేధిత వస్తువులు తదితర వాటిని పట్టుకున్న సిబ్బందికి సీవీఎస్‌వో రివార్డులు ప్రకటించడంతో వారు చురుగ్గా పనిచేస్తున్నారు.

ప్రశాంతతతో పనిలో శ్రద్ధ



తనిఖీ కేంద్రంలో గంట తరబడి పనిచేయడానికి సిబ్బంది చాలా కష్టపడుతుంటారు. అలాంటి వారికి పది నిమిషాల పాటు విశ్రాంతి అందిస్తే ప్రశాంతంగా ఉండి తనిఖీలను మరింత శ్రద్ధగా చేస్తారు. అందుకే పనిలో అప్పుడప్పుడు విశ్రాంతి ఇస్తున్నాం. అదేవిధంగా వసతి సముదాయాల్లో భక్తుల ముసుగులో వచ్చి దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తులను సీసీ కెమెరాల ద్వారా పట్టుకుంటున్నాం. సీవీఎస్‌వో బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి సిబ్బందికి ప్రోత్సహిస్తున్నారు.

-డి.డి గంగరాజు, ఏవీఎస్‌వో



పైపులైను కాలువ.. ప్రమాదాలకు చేరువ!

తిరుపతి నుంచి మంగళం మీదుగా రేణిగుంటకు వెళ్లే మార్గంలో రోడ్డు పక్కన పూడ్చని తెలుగుగంగ తాగునీటి పైప్‌లైన్ కాలువ ప్రమాదకరంగా ఉంది. కాలువ వద్ద రోడ్డుకు ఇరువైపులా ఎలాంటి రక్షణ చర్యలు లేవు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో చీకటి కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ప్రమాదం జరగక ముందే అధికారులు చర్యలు తీసుకోవాలని వాహనచోదకులు కోరుతున్నారు. ఈనాడు, తిరుపతి

నగరంలో మహిళా ఆటోస్టాండ్ ప్రారంభం

తిరుపతి(భవానీనగర్), న్యూస్‌టుడే: నగరంలో రోజురోజుకు పెరుగుతున్న మహిళా ఆటో డ్రైవర్లకు తిరుపతి రామచంద్ర పుష్కరిణి వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మదర్‌థెరిసా ఆటో స్టాండ్‌ను ఏర్పాటు చేశారు. యూనియన్ నగర అధ్యక్షులు కె.వై.రాజా జెండా ఆవిష్కరించి ఆటో స్టాండ్‌ను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ అన్ని రంగాలలో పురుషులకు దీటుగా మహిళలు రాణిస్తున్నట్లు చెప్పారు. వీరికి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. నగర ప్రధాన కార్యదర్శి ఎన్.శివ మాట్లాడుతూ తిరుపతిలో సుమారు 50 మంది మహిళలు ఆటోలు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. తిరుపతి శాసన సభ్యురాలు వీరికి స్విమ్స్ పద్మావతి మహిళా మెడికల్ కళాశాల వద్ద మరో స్టాండ్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో మహిళా ఆటో స్టాండ్ అధ్యక్షురాలు కె.తులసీ, ఉపాధ్యక్షులు డి.రోహిణి, కార్యదర్శి జ్యోతి, సహాయ కార్యదర్శి బి.సుమిత్ర, కోశాధికారి కె.శ్రీనివాసులు, నాయకులు జగన్నాథం, వెంకటాద్రి, సురేష్, వెంకటేష్, శంకర, దొరబాబు పాల్గొన్నారు.

వినతుల దినోత్సవాన్ని సద్వినియోగం చేసుకోండి

రామచంద్రాపురం, న్యూస్‌టుడే: మండలంలో ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం జరిగే వినతుల దినోత్సవాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో టిఎన్‌శోభన్‌బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని 23పంచాయతీల ప్రజలు తమ సమస్యలను వినతిపత్రాల ద్వారా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు.

తిరుపతి

మద్యం దుకాణాల బంద్

జీవకోన(తిరుపతి), న్యూస్‌టుడే: నిమజ్జన వేడుకల నేపథ్యంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించిన పోలీసులు మద్యం దుకాణాలపై ఆంక్షలు విధించారు. నగరంలోని మద్యం దుకాణాలతోపాటు, నగర శివారు ప్రాంతాల్లోని వాటికి తాళాలు వేయించారు. నిమ్మజన వేడుకల్లో పాల్గొనే వారు మద్యం తాగకూడదనే ఆంక్షల నేపథ్యంలో దుకాణాలను మూయించారు. మంగళం ఆర్టీఏ కూడలి నుంచి శెట్టిపల్లె మార్గం ద్వారా రేణిగుంట రోడ్డులోకి ట్రాఫిక్‌ను మళ్లించారు. మంగళం పరిధిలోని గ్రామాల నుంచి వినాయకసాగర్‌కు వెళ్లేందుకు వచ్చిన వాహనాలను, నిమజ్జన వేడుకలను వీక్షించడానికి వెళ్లేందుకు ప్రయత్నించిన వారిని నగరంలోకి వెళ్లకుండా ఆంక్షలు విధించారు. దీంతో జనం పోలీసుల తీరును తప్పుబట్టారు. నిమజ్జన వేడుకలకు వెళ్లాలన్నా శెట్టిపల్లె మార్గంద్వారా వెళాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో జనం సుమారు 12 కిలోమీటర్లు ప్రయాణించి వినాయకసాగర్ వద్దకు చేరుకోవలసి వచ్చింది.



ఆర్టీసీ బస్టాండ్‌లో పార్శిల్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఆర్ఎం వి.నాగశివుడు

పార్శిల్ సర్వీసుతో ఆర్టీసీ బలోపేతం

తిరుపతి(ఆర్టీసీ), న్యూస్‌టుడే: పూర్తిస్థాయిలో పార్శిల్ సర్వీసులను నడుపుతున్న ఆర్టీసీ మరింత బలోపేతం అవుతుందని ఆర్టీసీ ఆర్ఎం వి.నాగశివుడు ధీమా వ్యక్తం చేశారు. తిరుపతి ఆర్టీసీ బస్టాండ్‌లో ఏఎన్ఎల్ నుంచి స్వాధీనం చేసుకున్న ఆర్టీసీ పార్శిల్ కార్యాలయాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ఏఎన్ఎల్ నుంచి పార్శిల్ సర్వీసులను ఆర్టీసీ నేటినుంచి పూర్తి స్థాయిలో తీసుకున్నట్లు తెలిపారు. ఏడాదికి రూ.100 కోట్ల లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు పనిచేస్తున్నారన్నారు. గత ఆరు మాసాలలో రూ.16 కోట్ల లాభాలను ఆర్టీసీ పార్శిల్ సర్వీసుల ద్వారా గడించినట్లు తెలిపారు. జిల్లాలో 14 పాయింట్ల ద్వారా అన్ని సర్వీసులలో అన్ని ప్రాంతాలకు బట్వాడా జరుగుతుందని చెప్పారు. సులభంగా, వేగంగా, భద్రంగా సరకు రవాణా చేసే ఏకైక సంస్థ ఆర్టీసీ అని అన్నారు. ఈ సందర్భంగా తొలి పార్శిల్ కవర్ తిరుమల శ్రీవారి ప్రసాదం రావడంతో స్వయంగా ఆర్ఎం ఆ పార్శిల్ రశీదును రాశారు. కార్యక్రమంలో తిరుపతి డిప్యూటీ సీటీఎం చంద్రశేఖర్‌రావు, జిల్లా కమర్షియల్ మేనేజర్ సురేష్‌బాబు, ఏటీఎం భాస్కర్‌రెడ్డి, అలిపిరి డీఎం పార్థసారథి, ప్రధాన డిపో డీఎం విశ్వనాథ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హుండీ ఆదాయం రూ.2.55 కోట్లు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవేంకటేశ్వరస్వామివారి హుండీ ఆదాయం ఆదివారం రూ.2.55 కోట్లు మేర వచ్చింది. స్వామివారికి భక్తులు శనివారం సమర్పించుకున్న కానుకలను లెక్కించగా ఆదాయ వివరాలు వెల్లడయ్యాయి. యాత్రికులు రద్దీ ఎక్కువగా ఉన్నప్పటికీ స్వామివారి హుండీ ఆదాయం మొత్తం సాధారణంగా వచ్చింది.

సమస్యల తిష్ఠ.. తిరిగేదెట్టా!

'ఈనాడు' వాట్సాప్‌నకు సమస్యల వెల్లువ

తిరుపతి నగరంలో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. వార్డుల్లో నెలకొన్న సమస్యలతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. నగరపాలిక ఉన్నతాధికారులకు అందుతున్న ఫిర్యాదులు క్షేత్రస్థాయిలో పరిష్కారానికి నోచుకోవడం లేదు. ఈ నేపథ్యంలో నగరం నలు మూలల నుంచి సమస్యలకు పరిష్కారం కోరుతూ ప్రజల నుంచి 'ఈనాడు' వాట్సాప్‌నకు ఫిర్యాదులు వస్తున్నారు. వాటిని నగరపాలిక ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకెళ్లి 'ఈనాడు' పరిష్కరిస్తోంది. అందిన సమస్యలు.. వాటి పరిష్కారం ఇలా..

న్యూస్‌టుడే, తిరుపతి(నగరపాలిక)

ఇళ్ల ముందు వర్షపునీటి నిల్వలు



సమస్య: గొల్లవానిగుంటలో డీఎంకే వైన్స్ వెనుకవైపు ఉన్న ప్రాంతంలో ఇళ్ల మధ్య వర్షపు నీరు నిలిచిపోయింది. ఈ ప్రాంతంలో వర్షపు నీరు పారేందుకు కాలువలు లేకపోవడంతో సమస్య నెలకొంది. గొల్లవానిగుంటలోని పలు ఇళ్లు నీళ్ల మధ్య ఉండిపోయాయి. ఈ ప్రాంతంలో కాలువలు, రోడ్డు నిర్మిస్తే సమస్యకు పరిష్కారం లభిస్తుంది. ఇళ్ల మధ్యకు చేరిన నీటిని తొలగించకపోతే ఇంటి నిర్మాణానికి ప్రమాదం ఉందని ఆందోళనగా ఉంది.

- పి.కిషోర్, గొల్లవానిగుంట

పరిష్కారం: గొల్లవానిగుంటలో వర్షపు నీటి మధ్య ఉన్న ఇళ్లను పరిశీలించి కమిషనర్‌తో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం. **- సుధాకరరావు, ఎస్.ఈ, నగరపాలిక**

రోడ్డుపైనే చెత్తకుండీ


సమస్య: రైల్వేకాలనీలోని దేవేంద్ర థియేటర్ పక్కన ఉన్న మద్యం దుకాణం వద్ద చెత్త కుండీని నడిరోడ్డుపైన ఉంచారు. రోడ్డుకు అడ్డంగా చెత్తకుండీ పెట్టడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. కుండీ పరిసరాల్లో పార్కింగ్ కోసం సగం రహదారిని ఆక్రమించుకున్నారు. నిత్యం రద్దీగా ఉండే మార్గంలో వాహనాల పార్కింగ్, చెత్తకుండీలతో నిండిపోవడంతో వేలాది మంది ఇబ్బందులు పడుతున్నారు. నగరపాలిక అధికారులు చర్యలు తీసుకోవాలి.

-కుమార్, రైల్వేకాలనీ

పరిష్కారం: చెత్త కుండీ రహదారికి అడ్డంగా ఉంటే తొలగిస్తాం. అలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూస్తాం.

- డాక్టర్ ఉషాకుమారి, నగరపాలిక వైద్యాధికారిణి

సబ్‌వేకి అడ్డంగా ఉన్న ఆటోలు




సమస్య: బస్టాండ్ నుంచి శ్రీనివాసం వెళ్లేందుకు అనువుగా నిర్మించిన సబ్-వే నిరుపయోగంగా మారింది. రోడ్డు దాటేందుకు ప్రయాణికులు, భక్తులు పడుతున్న ఇబ్బందులకు పరిష్కారంగా నిర్మించిన ఈ సబ్ వే నిరుపయోగంగా మారడం బాధాకరం. సబ్‌వే కనిపించకుండా వాహనాలు, బస్సులు అడ్డంగా పెట్టేస్తున్నారు. సబ్-వేలోకి ప్రవేశించేందుకు అవకాశం లేకుండా అటోలు అడ్డంగా పెడుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు రోడ్డు దాటేందుకు అవస్థలు పడుతున్నారు. అధికారులు చర్యలు తీసుకుని ఆటోలను అక్కడి నుంచి తరలించాలి.

- కె.వెంకటరెడ్డి, తిరుపతి

పరిష్కారం: సబ్ వే వద్ద పరిస్థితిని తెలుసుకుని పోలీసుల సహకారంతో అక్కడ పూర్తిస్థాయిలో సబ్‌వేని వినియోగించేలా చర్యలు తీసుకుంటాం.

- గుణశేఖర్, పట్టణ ప్రణాళికా విభాగపు అధికారి

కూలేందుకు సిద్ధంగా ఎండిన చింతచెట్టు



సమస్య: పాత తిరుచానూరు మార్గంలోని నవతా ట్రాన్స్‌ఫోర్టు వద్ద ఓ చింత చెట్టు ఎండిపోయి కూలేందుకు సిద్ధంగా ఉంది. వర్షాకాలం కావడంతో ఈదురు గాలులు ఎక్కువగా వీచే అవకాశం ఉంది. దీంతో ఈ చెట్టు కూలితే పరిసరాల్లోని చాలా ఇళ్లకు ప్రమాదం కలిగే అవకాశం ఉంది. ఇళ్లతో పాటు ఎండిన చెట్టు కింద 11 కేవీ విద్యుత్ తీగలు ఉన్నాయి. తీగలపై చెట్టు కొమ్మలు విరిగి పడితే ప్రమాదం సంభవించే అవకాశం ఉంది. అధికారులు వెంటనే విరిగిన చింత చెట్టును తొలగించాలి.

- రవీంద్రనాథ్, పాత తిరుచానూరు రోడ్డు

పరిష్కారం: పాత తిరుచానూరు మార్గంలో ఎండిన చింత చెట్టును పరిశీలించి దానిని తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం.

- గుణశేఖర్, పట్టణ ప్రణాళికా విభాగం అధికారి

మీరూ స్పందించండి

మీ డివిజన్‌లో సమస్యలా? రహదారులు దెబ్బతిన్నాయా? కాలువల్లో మురుగు నిండిందా? రహదారుల వెంట చెత్త దర్శనమిస్తోందా?.. ఇలాంటి సమస్యలను వెలుగులోకి తీసుకురావడానికి 'ఈనాడు' మీకో అవకాశం కల్పిస్తోంది. మీరు చేయాల్సిందల్లా డివిజన్‌లో సమస్యపై ఫొటో తీసి, పేరు, చిరునామాతో ఈ కింద ఇచ్చిన వాట్సప్ నంబరుకు పంపించండి. సమస్యలను స్వయంగా పరిశీలించి ప్రచురిస్తాం..

వాట్సాప్ నంబరు: 8008020003



తిరుపతి సినిమా

ప్రతాప్ - నేనే రాజు నేనే మంత్రి
జయశ్యామ్- అర్జున్‌రెడ్డి
విఖ్యాత్- ఆనబెల్
బిగ్‌సినిమా- లై
వేల్‌రామ్స్- బాహుబలి 2
జగత్- అర్జున్‌రెడ్డి
శ్రీనివాస- నక్షత్రం
కృష్ణతేజ- నేనేరాజు నేనేమంత్రి
సంధ్య - వివేకం
సీవీఎస్- ఆనందోబ్రహ్మ
మినీ ప్రతాప్- ఫిదా
శ్రీనివాసతేజ- జంటిల్ మెన్(హిం)
పీజీఆర్- జయ జానకీ నాయక
తేజ - గౌతమనంద
ఐ.ఎస్.మహల్- అంధగాడు
పళణి- పోదువగ ఎన్ మనసు తంగం(త)

గణనాథుని ఆశీస్సులు లభించాలి

తిరుపతి(నగరం), న్యూస్‌టుడే: తిరుపతి ప్రజలు అందరికి గణనాథుడు ఆశీస్సులు లభించాలని ఎమ్మెల్యే సుగుణమ్మ అన్నారు. ఆదివారం స్థానిక చిన్నబజారువీధి, ఇళ్లనగర్, రైల్వేకాలనీ, సిరిపురం కాలనీ, అనంతవీధి, సత్యనారాయణపురం కూడళ్లలో ఏర్పాటు చేసిన వినాయకుడు విగ్రహాలను ఆమె సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని పండగలో అత్యముఖ్యమైనది వినాయన చవితి అన్నారు. కులమతాలకు అతీతంగా ఈ పండగను ప్రతి ఒక్కరూ జరుపుకుంటారని చెప్పారు. నగర ప్రజలు ఉత్సవాలను ఉత్సాహంగా ఆనందోత్సవాల నడుమ జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం రైల్వేస్టేషన్ ఎదురుగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు దంపూరి భాస్కర్ యాదవ్, మన్నెం శ్రీనివాసులు, కృష్ణయాదవ్, కుమారమ్మ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: స్థానిక తీర్థకట్టవీధిలో టైలర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని రాయలసీమ పోరాట సమితి కన్వీనర్ పి.నవీన్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో దర్శన్ రమణారారెడ్డి, రషీద్, మదన్ కృష్ణ, సుధా, వెంకటేష్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



రైల్వేస్టేషన్ వద్ద అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే సుగుణమ్మ



టైలర్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన అన్నదానం ప్రారంభిస్తున్న నవీన్‌కుమార్‌రెడ్డి

వెలగని ఎల్‌ఈడీలు

కృష్ణదేవరాయకూడలి(తిరుపతి), న్యూస్‌టుడే: తిరుపతి నగర పరిధిలోని విలీన గ్రామాల్లో అధికారుల పర్యవేక్షణ కొరవడింది. ఇందుకు నిర్వహణ సమస్యను ఎదుర్కొంటున్న ఎల్‌ఈడీ వీధి దీపాలే నిదర్శనం. తిరుపతి నగర కార్పొరేషన్ పరిధిలో విలీనమైన గ్రామాలు కట్టకిందూరు, వెంకటరెడ్డినగర్‌లలో గత సంవత్సరం ఎల్‌ఈడీ వీధి దీపాలను ఏర్పాటు చేశారు. వెంకటరెడ్డినగర్‌లో ఏర్పాటు చేసిన వీధిదీపాల్లో కొన్ని పూర్తిగా వెలగడం లేదు. నెలలు గడుస్తున్నా అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో ఇప్పటివరకు వెలగని వీధిదీపాలు మరమ్మతులకు నోచుకోలేదు. జనం రాత్రి సమయంలో ఇబ్బంది పడుతున్నారు. కట్టకిందూరు పరిధిలో ఏర్పాటుచేసి ఎల్‌ఈడీ విద్యుత్తు దీపాలు పగలూ రాత్రి తేడా లేకుండా నిరంతరాయంగా వెలుగుతూనే ఉన్నాయి. దీంతో విద్యుత్తు వృథా కావడంతోపాటు, ప్రభుత్వం ధనం వృథా అవుతోంది. కార్పొరేషన్ అధికారులు సమస్యపై దృష్టి సారించాల్సి ఉంది.



వెంకటరెడ్డినగర్‌లో వెలగని వీధిదీపం

ఆకాశవాణిలో తాత్కాలిక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి(కొర్లగుంట), న్యూస్‌టుడే: తిరుపతి ఆకాశవాణి కేంద్రంలో తాత్కాలిక ప్రాతిపదికన అస్సైనీగా పనిచేయుటకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తిరుపతి ఆకాశవాణి కేంద్రం అధినేత డాక్టర్ నాగసూరి వేణుగోపాల్ తెలిపారు. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి పట్టభద్రులైన 50 సంవత్సరాల లోపు అభ్యర్థులు అర్హులని చెప్పారు. చక్కటి కంఠస్వరం, ఉచ్ఛారణ, సృజనాత్మకత కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యం ఉంటుందన్నారు. తాత్కాలిక ప్రాతిపదికన నియమించే ఈ పోస్టుకు మూడంచెల వడపోత(స్క్రీనింగ్) ఉంటుందని, ప్రతిభ చూపిన వారిని ప్యానల్‌కు ఎంపిక చేయనున్నట్లు వివరించారు. ఎంపికైన అభ్యర్థులను రేడియో కార్యక్రమాలకు అనుగుణంగా పని అప్పగించనున్నట్లు నాగసూరి వేణుగోపాల్ తెలిపారు. అసక్తి గల అభ్యర్థులు ప్రాథమిక స్థాయి స్వరపరీక్షకు రూ.300 రుసుము చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఆన్‌లైన్, ఎన్ఈఎఫ్‌టీ ద్వారా రుసుములు చెల్లించి రశీదు ప్రతితో కలిపి పూర్తి చేసిన దరఖాస్తులను ఈనెల 31 లోపు తిరుపతిలోని అకాశవాణి కేంద్రంలో సమర్పించాలని తెలిపారు. తిరుపతిలోని అన్నమయ్య కూడలి సమీపంలోని ఆకాశవాణి కేంద్రంలో సోమవారం నుంచి శుక్రవారం వరకు దరఖాస్తులు అందుబాటులో ఉంటాయని చెప్పారు.

EENADU CLASSIFIEDS

BIRTHDAY GREETINGS



BUSINESS SERVICES

BUSINESS OFFER

ప్రపంచప్రఖ్యాతిగాంచిన 100% ఆర్గానిక్ Alovera (కలబంద) ఉత్పత్తులను మార్కెటింగ్ చేయడానికి జిల్లా అంతటా డిస్ట్రిబ్యూటర్లు కావలెను. (No Investment) ✆ 90000 30040.

థర్మాకోల్ & పేపర్ ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారు చేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు పైగా ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్. స్కై ఇంజినీరింగ్ కం॥, ఉప్పల్, HYD. ✆ 95738 47145.

ప్లాస్టిక్ పరిశ్రమ - మెషిన్లు అమ్మకం. ఇంటివద్దనే సరుకు తయారీ, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం. నెలకు 20 వేలు పైగా ఆదాయం. 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. RJ ఎం॥ప్రై॥, ✆ 95818 55164.

సత్యదేవ - ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. నెలకు 20 వేలు పైగా ఆ॥, ముడిసరుకు ఇచ్చి తయారైనవి కొంటాం, 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. ✆ 98854 36759.

పార్ట్ / ఫుల్ టైం (ఇంట్లో ఉంటూ) MLM కంపెనీకి వర్క్ చేస్తూ వారం వారం అధిక ఆదాయం (నిరుద్యోగులు, గృహిణిలు, విద్యార్థులు). Cont: 7799406283, 8142203674.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EDUCATION

JOIN DIRECT Final Year & Complete your Course for Discontinued Students only 10th/ 12th, All Degree, Dip, B.Tech.- UGC itys. ✆ 96000 37090, 98855 34311.

ఒకే సం॥లో 10th, Inter, Degree Y/W, B.Tech., Dip., M.Tech., B.Ed., M.Phil, Ph.D., UGC University- Authorised Study Cum Exam Centre- SBI Tirupati. 76710 12678.

HEALTH CARE

WEIGHT LOSS CENTERS

5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్టసైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి. Ph: 9652980056

PERSONAL CLASSIFIEDS

MISSING

కనబడుట లేదు



శ్రీమతి కె.భారతి
W/o కె.ఎస్.కుమార్, సంతపేట, చిత్తూరు.

పై ఫోటోలో కనబరచిన మహిళ గత 3 నెలలుగా కనబడుట లేదు. ఆచూకీ తెలిపినవారికి తగిన బహుమతి ఇవ్వబడును.

సం॥ CI : 94910 74517
SI : 96660 23394

REAL ESTATE

FLAT FOR SALE

తిరుపతి, రామతులసి కల్యాణమండపం ప్రక్కన Sun Shine అపార్ట్‌మెంట్‌నందు 2 BHK ఫ్లాట్లు అమ్మకమునకు (Ready to Occupy) సిద్ధముగా ఉన్నవి. ✆ 90008 00710.

తిరుపతి, తిరుచానూరు రోడ్డులోని మాయాబజార్ ప్రక్కన శ్రీసాయిశ్రీనివాసా రెసిడెన్సీనందు 3 BHK East Facing 1650 Sft. Flat for sale. ✆ 91771 35517, 94401 27028.

తిరుపతి– తిరుచానూరు రోడ్డులోని మాయాబజార్ ప్రక్కన, సాయిశ్రీనివాసా టవర్స్‌లో 2 BHK East Facing, 1200 Sft. (Pent House) for sale. ✆ 91771 35517, 94401 27028.

తిరుపతి– రేణిగుంటరోడ్డునందు R.K.Hundai Showroom వెనుక ప్రదీప్తి రెసిడెన్సీలో 2 & 3 BHK Flats, 5th Floor నందు అమ్మకమునకు కలవు. ✆ 96524 30332.

HOUSE FOR SALE

తిరుపతి 3 BHK Duplex House for Sale. Wood Work 80 Ankanam. N/E Corner. Ready to Occupy. 2,500/- Sq.ft. Built up. ✆ 90003 00690, 93480 56789.

తిరుపతి జయనగర్ లక్ష్మీపురం సర్కిల్‌వద్ద ఇండిపెండెంట్ హౌస్ G+2 - 26 అంకణములు & శివజ్యోతినగర్‌నందు 60 అం॥ (NF) ప్లాట్ అమ్మబడును. ✆ 90003 00690.

తిరుచానూరు, వసుంధరనగర్, ప్లాట్ నెం.4, D.No.1-50/39/54, SVP కాలనీ, 50 అం॥లలో 33 అం॥ బిల్డింగ్ అమ్మబడును. ✆ 94408 79160, 95157 29410.

PLOT FOR SALE

తిరుపతిలో కమర్షియల్ ప్లాట్స్ 500 అ., 1100 అ, 400 అ, 135 అ, 250 అ, 2000 అ, 3 ఎక. AIR బైపాస్, కరకంబాడి, తిరుమల బైపాస్ రోడ్డుయందు అమ్మకమునకు & JV కి కలవు. ✆ 90003 00690, 93480 56789.

చిత్తూరు జిల్లా, కుప్పం మండలం వయా రామకుప్పం ఆరిమానుపెంట గ్రామంలో 19000 బ్రాయిలర్ కోళ్ళఫారం మరియు 15000 పాత సీమ పెంకులు లేబర్, రూమ్, బావి, కరెంట్‌తో సహా 2 ఎకరముల పైబడి భూమి అమ్మబడును. ✆ 08807716086, 08248493716.

MM HOMES & Developers వారి తిరుపతి RC రోడ్డు రామాపురం నందు తుడా ఆప్రూవల్ కలిగిన లీలాకృష్ణ గార్డెన్స్‌లో ప్లాట్లు సేల్స్‌కు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్, బ్యాంక్ లోన్ కలదు. ✆ 98851 88510/ 90328 75777.

LEASE / RENT

తిరుపతి ఎయిర్‌పోర్ట్‌కు అతిసమీపంలో 8,000 చ॥అ॥ గల భూమిలో 2,500 చ॥అ॥ కమర్షియల్ 3 అంతస్తుల భవనం Hotel, Rooms లీజుకు, రెంట్‌కు కలదు. ✆ 94443 05358.

WANTED

చిత్తూరు కార్పొరేషన్‌లో 2/3 కి.మీ. దూరంలో 10 ఎకరాల భూమి అగ్రి/ నాన్ అగ్రికల్చర్‌గానీ, ఇళ్లకోసం కావలెను. సం॥ 73868 70440, 73869 99417

TO-LET

తిరుపతి నరసింహతీర్థం రోడ్ మహతి దగ్గర G+5 (16800 Sft) 40 ఎగ్జిక్యూటివ్ PG రూమ్స్, అటాచ్డ్ బాత్‌రూం, లిఫ్ట్, పార్కింగ్, మినరల్ వాటర్, జనరేటర్, సోలార్ వాటర్ హీటర్ సౌకర్యాలతో గల భవనం అద్దెకు ఇవ్వబడును. ✆ 99499 29883, 98490 96613.

2 BHK @ 7,500/ month, 1000 Sft. Godown @ 12,000/ month, Petty Shop @ 4,000/ Month at Bairagipatteda. Cell: 88015 21525.

JOBS

WANTED M.Sc. & B.Sc. Nursing Faculty. Attractive Salary. Food & Accommodation Free. TPT. ✆ 97018 93939, 72072 73333.

Work from Home. Online Computer Jobs. Just typing words. Earn 6000/- to 15500 PM. Daily payments. ✆ 91003 58988. (Tirupati)

SIVA GAYATHRI Man Power Placements. Wanted Securities (M/F) Technical & Non Technical Jobs. Q: X to PG. Con: 94936 22754.

కొత్తగా ప్రారంభించిన మా కంపెనీనందు పనిచేయుటకు 39 మంది స్త్రీ/ పు.లు కావలెను. జీతం: 9,600 + DA 4200 + ఫ్రీ రూం. అర్హత: 10th/ Inter/ Degree P/F. సం॥ సింధూ ప్రమోషన్స్, కె.కె.లే అవుట్, TPT. ✆ 90529 03093.

ప్రముఖ కం॥లో పనిచేయుటకు సూ॥వైజర్స్, హెల్పర్స్, ప్యాకర్స్ కావలెను. జీ: 17 వేలు OTతో ఆపైన రూం+ భో ఫ్రీ. Q: 5th ఆపైన. 7097123055, 7097422984.

ప్రముఖ Ltd. కం॥లో పనిచేయుటకు IT ఆల్‌ట్రేడ్స్, సూపర్‌వైజర్స్, హెల్పర్స్ కావలెను. రూం + భో. ఫ్రీ. జీ॥ 16 వేలు OTతో ఆపైన. Q: 5th - ఆపైన. సంప్ర॥ 9866192534.

ఫైనాన్స్ కం॥లో Sr./Jr. అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, డేటా ఎంట్రీ, కలెక్షన్ బాయ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 13 - 18 వేలు. రూం+మీల్స్ ఫ్రీ. Q: 10th to P.G. బైక్ సౌకర్యం కలదు. M/F. 7097123016, 7097723016.

డాన్‌బోస్కో సంస్థద్వారా ఏర్పాటయిన బోస్కో మహిళ సంఘాలు పుంగనూరు మరియు రామసముద్రం మండలాల్లో పనిచేయుటకు మహిళ ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను. అర్హత: 10th Class. జీతం: 4,500/- మరియు రవాణా ఛార్జిలు ఇవ్వబడును. స్థానిక మహిళలకు ప్రాధాన్యత ఇవ్వబడును. Cell: 94944 78117, 90003 36283, (O) 08581-250128.

సింగ్‌పూర్, సైప్రెస్, పోలెండ్, మలేషియా మరియు గల్ఫ్ దేశాలలో ఉద్యోగావకాశాలు కలవు. ఆకర్షణీయమైన జీతం+ వసతి. ✆ 93931 50055, 93932 50055.

WANTED COLLECTION EXECUTIVES with experienced Computer Operator with MS Office. Vignesh Two Wheeler & Auto Finance. Opp. City Union Bank, Near Leela Mahal Circle, TPT. ✆ 83096 51919, 81214 31339, 79815 80232.

TOURS & TRAVELS

Singapore & Malaysia @ 49,999/- Dubai & Abudhabi @ 49,999/- Bangkok, Pattaya & Phuket @ 39,999/- Kakani Holidays P.Ltd. ✆ 97016 95555.

శ్రీలంక రామాయణ యాత్ర & శాంకరీదేవితో @ 33,999/- శోభన, ద్వారక, ఉజ్జయిని & ఓంకారేశ్వరితో @ 14,999/- కాకాని హాలిడేస్ ప్రై॥ లిమిటెడ్. ✆ 91779 42424.




శ్రీవారి సేవలో పుదుచ్చేరి ముఖ్యమంత్రి

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారిని పుదుచ్చేరి ముఖ్యమంత్రి నారాయణస్వామి ఆదివారం దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ ప్రారంభ దర్శన సమయంలో స్వామివారి సేవలో పాల్గొన్నారు. అనంతరం విశాఖ శ్రీశారదపీఠం తిరుమలశాఖలో జరిగిన ఓ వివాహానికి ముఖ్యమంత్రి హాజరయ్యారు. ఇక్కడ నారాయణస్వామికి మఠం మేనేజరు తిరుమలరావు స్వాగతం పలికారు.



తిరుమలేశున్ని దర్శించుకుని వస్తున్న పుదుచ్చేరి ముఖ్యమంత్రి నారాయణస్వామి

వేంకన్న సేవలో బర్డ్ సంచాలకులు



కుటుంబ సభ్యులతో బర్డ్ సంచాలకులు జి.జగదీష్

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారిని బర్డ్ సంచాలకులు డాక్టర్ జి.జగదీష్ కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ ప్రారంభ దర్శన సమయంలో స్వామి వారి సేవలో పాల్గొన్నారు. తన మనవరాలి (కుమారుడు కల్యాణ్ కుమార్తె) పుట్టెంట్రుకలు శ్రీవారికి సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీవారిని దర్శించుకున్నారు. తితిదే అధికారులు శ్రీవారి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందచేసి సత్కరించారు.



అన్నపూర్ణేశ్వరిదేవికి నమస్కరిస్తున్న శివానందలహరి స్వామి, తుడా ఛైర్మన్ నరసింహయాదవ్ తదితరులు

వేడుకగా సూర్యనమస్కార కార్యక్రమం

నేటితో ముగియనున్న శత చండీయాగం

తిరుపతి(నగరం), న్యూస్‌టుడే: తిరుచానూరు రోడ్డులోని శిల్పారామంలో జరుగుతున్న శత చండీయాగం సోమవారంతో ముగియనుంది. ఇందులో భాగంగా ఆదివారం శ్రీఅరుణాచల అన్నపూర్ణ ఆశ్రమ ట్రస్టు నిర్వాహకులు శివానందలహరి ఆధ్వర్యంలో సూర్యనమస్కార కార్యక్రమం వైభవంగా జరిగింది. ముందుగా యాగశాలలో శ్రీఅన్నపూర్ణేశ్వరి దేవికి నిత్యార్చన అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాగంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులను పొందారు. ఈ సందర్భంగా శివానందలహరి స్వామి మాట్లాడుతూ యాగం విజయవంతంగా సాగుతున్నట్లు తెలిపారు. తిరుపతి పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి యాగంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. సోమవారం నాటి చివరి రోజు కార్యక్రమంలో ప్రజలు పాల్గొనాలని పిలుపు నిచ్చారు. తుడా ఛైర్మన్ నరసింహయాదవ్, అన్నమాచార్య ప్రాజెక్టు మాజీ డైరెక్టర్ మేడసాని మోహన్ అన్నపూర్ణేశ్వరిదేవికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు మదన్‌మోహన్‌నాయుడు, సందీప్, శ్రీసాయిసుధా మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి అధినేత్రి డాక్టర్ సుధారాణి, డాక్టర్ సుకుమార్, శివారెడ్డి, తుమ్మల గుణశేఖర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

16నుంచి అప్పలాయిగుంటలో పవిత్రోత్సవాలు

తిరుపతి(తితిదే), న్యూస్‌టుడే: తితిదేకి అనుబంధంగా ఉన్న అప్పలాయిగుంటలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరాలయంలో సెప్టెంబర్ 16 నుంచి 18వ తేదీ వరకు పవిత్రోత్సవాలు జరగనున్నాయి. 15న అంకురార్పణతో పవిత్రోత్సవాలు ప్రారంభమవుతాయి. 16న పవిత్రప్రతిష్ఠ, 17న పవిత్ర సమర్పణ, 18న పూర్ణాహుతి చేపడతారు. మూడు రోజుల పాటు ఉదయం స్నపనతిరుమంజనం, సాయంత్రం వీధి ఉత్సవం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా తితిదే హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

వినాయక నిమజ్జనంలో అపశ్రుతి : వ్యక్తి మృతి



శంకర్‌రెడ్డి మృతదేహం

గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని ఆవలాపురిలో ఆదివారం రాత్రి జరిగిన గణేశ్ నిమజ్జనంలో అపశ్రుతి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామంలో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాన్ని చెరువులో నిమజ్జనం చేస్తుండగా, గ్రామానికి చెందిన శంకర్‌రెడ్డి(52) అనే వ్యక్తి చనిపోయాడు. సాయంత్రం వినాయకస్వామిని ఊరేగిస్తూ స్థానిక చెరువులో నిమజ్జనానికి తీసుకుపోయారు. అక్కడ చెరువులో విగ్రహాన్ని వేస్తుండగా, ప్రమాదవశాత్తు శంకర్‌రెడ్డి కూడా చెరువులో పడి బురదలో కూరుకుపోయి మృతిచెందాడు. గుర్తించిన గ్రామస్థులు స్థానిక పోలీస్‌స్టేషన్‌కు మృతదేహాన్ని తరలించారు. జీడీ నెల్లూరు ఎస్సై రామ్‌లక్ష్మిరెడ్డి చిత్తూరు ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

మీకోసం కార్యక్రమం రద్దు

చిత్తూరు(జిల్లా సచివాలయం), న్యూస్‌టుడే : జిల్లా సచివాలయంలో సోమవారం జరిగే మీకోసం ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం ఈరోజు జరగదని జిల్లా పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్న తెలిపారు. ఇతర అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నందున జిల్లా సచివాలయంలో జిల్లా పాలనాధికారి అందుబాటులో ఉండరన్నారు. మీకోసం, కాల్‌యువర్ కలెక్టరు కార్యక్రమాలను నిర్వహించడం లేదన్నారు. విషయాన్ని గమనించి ప్రజలు జిల్లా సచివాలయానికి రావద్దని ఆయన ఆదివారం ఒక ప్రకటనలో కోరారు.

విమాన వేళలు ఇవే..

హైదరాబాదు- తిరుపతి	స్పైస్‌జెట్	ఉదయం 8.10 గంటలకు
తిరుపతి -హైదరాబాదు	స్పైస్‌జెట్	ఉదయం 8.30 గంటలకు
హైదరాబాదు-తిరుపతి	ట్రూజెట్	ఉదయం 9.00 గంటలకు
తిరుపతి -హైదరాబాదు	ట్రూజెట్	ఉదయం 9.25 గంటలకు
హైదరాబాదు- తిరుపతి	స్పైస్‌జెట్	ఉదయం 10.45 గంటలకు
తిరుపతి -విజయవాడ	స్పైస్‌జెట్	ఉదయం 11.10 గంటలకు
హైదరాబాదు-తిరుపతి	ట్రూజెట్	ఉదయం 11.30 గంటలకు
తిరుపతి -హైదరాబాదు	ట్రూజెట్	ఉదయం 11.55 గంటలకు
హైదరాబాదు-తిరుపతి	ఎయిర్‌ఇండియా	మధ్యాహ్నం 1.45 గంటలకు
తిరుపతి -హైదరాబాదు	ఎయిర్‌ఇండియా	మధ్యాహ్నం 2.20 గంటలకు
హైదరాబాదు-తిరుపతి	స్పైస్‌జెట్	మధ్యాహ్నం 1.55 గంటలకు
తిరుపతి -హైదరాబాదు	స్పైస్‌జెట్	మధ్యాహ్నం 2.15 గంటలకు
హైదరాబాదు-తిరుపతి	ఎయిర్‌కోస్టా	మధ్యాహ్నం 3.35 గంటలకు
తిరుపతి -హైదరాబాదు	ఎయిర్‌కోస్టా	సాయంత్రం 4.00 గంటలకు
విజయవాడ-తిరుపతి	స్పైస్‌జెట్	సాయంత్రం 4.45 గంటలకు
తిరుపతి -హైదరాబాదు	స్పైస్‌జెట్	సాయంత్రం 5.05 గంటలకు
విజయవాడ-తిరుపతి	ట్రూజెట్	సాయంత్రం 5.50 గంటలకు
తిరుపతి -హైదరాబాదు	ట్రూజెట్	సాయంత్రం 6.15 గంటలకు
హైదరాబాదు-తిరుపతి	స్పైస్‌జెట్	రాత్రి 6.55 గంటలకు
తిరుపతి -హైదరాబాదు	స్పైస్‌జెట్	రాత్రి 7.15 గంటలకు
హైదరాబాదు-తిరుపతి	ట్రూజెట్	రాత్రి 8.20 గంటలకు
తిరుపతి- హైదరాబాదు	ట్రూజెట్	రాత్రి 8.45 గంటలకు

- న్యూస్‌టుడే, రేణిగుంట



శ్రీవారిని దర్శించుకుని వస్తున్న మంత్రి ఆదినారాయణరెడ్డి

తెదేపా అభ్యర్థికి భారీ మెజార్టీ వస్తుంది

తిరుమల, న్యూస్‌టుడే: నంద్యాల ఉప ఎన్నికల్లో తెదేపా అభ్యర్థికి భారీ మెజార్టీ వస్తుందని రాష్ట్ర మార్కెటింగ్‌శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. తిరుమల శ్రీవారిని కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం మంత్రి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నంద్యాలతో పాటు కాకినాడ నగరపాలక ఎన్నికల్లో తెదేపాకు విజయం వరిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురుస్తున్నాయని, జలాశయాలు నిండి రైతులు ఆనందంగా ఉండాలని శ్రీవారిని వేడుకున్నట్లు తెలిపారు. రాజకీయంగా కూడా తెదేపా ఉన్నతస్థితిగా ఉండాలని, రాష్ట్రం అభివృద్ధిలో మరింతగా రాణించాలని ప్రార్థించినట్లు వివరించారు. మంత్రికి తితిదే ఓఎస్డీ లక్ష్మీనారాయణ యాదవ్ స్వాగతం పలికి శ్రీవారి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామివారి తీర్థ ప్రసాదాలు అందచేసి సత్కరించారు.

బృహత్ తిరుపతి!

(మొదటి పేజీ తరువాయి) తుది ప్రణాళిక బయటకు వచ్చాకే తెలుస్తుంది. బహుశా కొత్త సంవత్సరం నుంచి ఈ మాస్టర్‌ప్లాను అమలు కావొచ్చని.. అప్పటి నుంచి భవన నిర్మాణాలకు దీనికి అనుగుణంగా అనుమతులు ఇస్తామని అధికారులు చెబుతున్నారు.

జోన్లు.. కారిడార్లు

మాస్టర్ ప్లాన్ ప్రకారం తుడా పరిధిలో ప్రత్యేకమైన జోన్లు వస్తాయి. ఒకటి పారిశ్రామిక జోన్‌గా ఉంటుంది. దీన్ని ఆటోనగర్, రేణిగుంట, ఏర్పేడు మండలాల పరిధిలో ఉండేలా రూపొందించారు. ఇది తుడాకే ప్రధాన కేంద్రం అవుతుంది. ప్రత్యేక వలయంలో పారిశ్రామిక జోన్ ఉంటుంది. ఇక వినోదత్మక జోన్‌కు కొంత ప్రాంతాన్ని కేటాయించి.. అక్కడ అభివృద్ధి చేస్తారు. ఇక్కడ ప్రైవేటు కంపెనీలు కొత్త నిర్మాణాలు, వినోదాన్ని పంచే మాల్స్‌ను ఏర్పాటు చేయాలంటే ఈ జోన్‌లోనే ఉండేలా చూస్తారు. ఔత్సాహిక పెట్టుబడిదారులకు ఇక్కడే స్థలాలు కేటాయిస్తారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలోనూ వినోదాత్మక కార్యక్రమాలను ఇక్కడే నిర్వహిస్తారు. దీనికోసం అన్నీ వసతులు, సౌకర్యాలతో కూడిన ప్రత్యేకమైన ప్రాంతాన్ని ఎంపిక చేస్తారు. పూర్తిస్థాయి నివాసిత ప్రాంతంగా మరో కారిడార్, మిక్స్‌డ్ జోన్‌గా మరోటి ప్రకటిస్తారు. ఎంపిక చేసిన జోన్లలోనే కచ్చితంగా అన్నీ రావాలని నిబంధన ఏమీ ఉండదు. అయితే ఎంపికలో మాత్రం ఈ జోన్లకు మొదట ప్రాధాన్యం ఇస్తారు.

అన్నీ శాఖల వారీగా...

మాస్టర్‌ప్లాన్ ముసాయిదాను నగరపాలక సంస్థ సిద్ధం చేసినప్పటికీ... దీనిలో అన్నీ శాఖలకు తగిన బాధ్యతలు ఉంటాయి. రహదారులు, భవనాల శాఖ, అటవీ, రెవెన్యూ, తుడా, జాతీయ రహదారులతో పాటు ఇతర అవసరమైన శాఖలన్నీ మాస్టర్‌ప్లాన్‌లో పాలుపంచుకుంటాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం... ఈ ప్రణాళికలోనే వైకుంఠ మాల ప్రాజెక్టు, కరకంబాడి పైవంతెన వంటివి పొందుపర్చాలని సూచించారు. దీంతోపాటు ఇతర అభివృద్ధి పనులను మాస్టర్‌ప్లాన్‌లో చేర్చారు. ఆలోచన నగరపాలక సంస్థది అయితే... దీని అమలు బాధ్యత మాత్రం అన్నీ శాఖలపైనా ఉండేలా పనులను పంచారు. పనులకు సంబంధించిన నిధులు సైతం ఆయా శాఖల పరిధిలోనే వస్తాయి.

భావి నిర్మాణ పథకం మొదలైతే...

కేంద్ర ప్రభుత్వం ప్రాస్పెక్టివ్ (భావి నిర్మాణం) ప్లానులో భాగంగా కీలకమైన నగరాలకు దగ్గర్లోని ప్రాంతాన్ని అంతా ఒకే గొడుగు కిందకు తీసుకురావాలని భావిస్తోంది. చుట్టుపక్కల జోన్‌ను అంతా ఒకే దగ్గరకు, అభివృద్ధి కోసం తీసుకొచ్చే ప్రణాళిక చేస్తోంది. అయితే ఇది ఇంకా రాష్ట్రంలో అమలు కాలేదు. తిరుపతి నగరం దీని పరిధిలోకి వెళ్తుంది. దానిలో భాగంగా తుడా పరిధి విస్తృతంగా పెరుగుతుంది. చెన్నై, బెంగళూరు రహదారితో పాటు కృష్ణపట్నం పోర్టు, కోస్టల్ కారిడార్‌ను సైతం ఒకే జోన్‌గా తీసుకొచ్చే ఆలోచన ఉంది. ఇది మాస్టర్‌ప్లాన్ కంటే చాలా పెద్దది. ఇప్పుడున్న మాస్టర్‌ప్లాన్‌ను భావి నిర్మాణ పథకం అనుగుణంగానే రూపొందించారు. దీనికి సంబంధించి ఇప్పటికే తుడా పరిధిలో ప్రభుత్వ భూములను గుర్తించే ప్రక్రియ మొదలైంది. తుడా తీసుకోబోయే భూములు ఎక్కడెక్కడ ఎన్ని ఉన్నాయి? వాటి పరిస్థితి ఏమిటి? అనేది నిర్ధరణ అయితే వాటికి అనుగుణంగా పణాళికలో స్వల్ప మార్పులు చేసే అవకాశం ఉంది. ప్రస్తుతం ఉన్న తాత్కాలిక ప్రణాళికను ఉన్నతాధికారుల సూచనలు, అనుమతులతో మార్పులు చేసి... అక్టోబరులో నోటిఫికేషన్ వేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు.

29న తెలుగు భాషా దినోత్సవం

చిత్తూరు (జిల్లా సచివాలయం), న్యూస్‌టుడే : తెలుగు భాషా దినోత్సవాన్ని ఈనెల 29న జిల్లా పరిషత్తు సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు జిల్లా పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్న తెలిపారు. ఉదయం 10.30 గంటలకు కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు.

గుండెపోటుతో కార్మికుడు మృతి



శ్రీనివాసులు మృతదేహం

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమలలో తితిదే కార్మికుడు శ్రీనివాసులు(57) ఆదివారం మరణించారు. యాత్రిసదన్-4లోని లగేజీ కేంద్రంలో విధుల్లో ఉండగా అకస్మాత్తుగా కుప్పకూలిపోయారు. వెంటనే అశ్విని ఆస్పత్రి ప్రాంగణంలోని అపోలో అత్యవసర హృదయ చికిత్సాలయానికి తరలించి వైద్యులతో పరీక్షించగా అప్పటికే మృతి చెందినట్లు తేలింది. మృతుడు తిరుపతిలో నివాసం ఉంటున్నారు.

రెవెన్యూ నిర్లక్ష్యం.. రిజిస్ట్రేషన్లు వివాదం

(మొదటి పేజీ తరువాయి) ఇచ్చిన తీర్పు ప్రకారం రెవెన్యూ అధికారులు ప్రభుత్వ, డీకేటీ, దేవాదాయ, వక్ఫ్ భూములను గుర్తించాల్సి ఉంది. ఆ వివరాలను జిల్లా కలెక్టర్, దేవాదాయ, వక్ఫ్ విభాగాల కమిషనర్లు రిజిస్ట్రేషన్ శాఖకు మూడు నెలల్లోగా సమర్పించాల్సి ఉంది. ఇందుకనుగుణంగా ఇప్పటికే మిగతా జిల్లాల్లో చర్యలు చేపట్టారు. మన జిల్లాలోనూ చిత్తూరు, మదనపల్లి రెవెన్యూ సబ్‌డివిజన్ల వివరాలు అందించినా తిరుపతికి డివిజన్‌కు సంబంధించి ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి. రెవెన్యూ అధికారుల అలసత్వం కారణంగా రిజిస్ట్రేషన్లు ఆగిపోవడంతో పాటు.. ఆ శాఖ ఉద్యోగులు తరచూ కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తోంది.

గతమంతా వివాదాలమయం

గతంలో ప్రభుత్వ, డీకేటీ భూముల వివరాలను తహసీల్దార్లు, దేవాదాయ శాఖ భూముల వివరాలను సహాయ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు రిజిస్ట్రేషన్ శాఖకు అందించే వారు. వీరిచ్చిన సర్వే నెంబర్లలోని స్థలాలపై ఎవరైనా రిజిస్ట్రేషన్‌కు దరఖాస్తు చేసుకుంటే.. అధికారులు గుర్తించి నిలిపివేసేవారు. అయినా అక్రమార్కులు నకిలీ పత్రాలను సృష్టించి కోర్టులను ఆశ్రయించడం, రిజిస్ట్రేషన్ శాఖ సిబ్బందిపై ఫిర్యాదులు చేయడం తరచూ ఎదురయ్యేది. కోర్టులు రిజిస్ట్రేషన్ శాఖను ప్రశ్నిస్తే తమ వద్ద ఆయా మండలాలకు చెందిన తహసీల్దార్లు ఇచ్చిన నివేదికల ప్రకారం ఆయా సర్వే నెంబర్లను నిషేధిత జాబితాలో ఉంచామని సమాధానాలిచ్చేవారు. ప్రభుత్వ, డీకేటీ, వక్ఫ్, దేవాదాయ శాఖల భూముల రిజిస్ట్రేషన్లు నిలిపివేయాలంటే.. ఆయా భూములు ఎక్కడెక్కడ ఉన్నాయో సర్వే నెంబర్లతో కూడిన నోటిఫికేషన్ జారీ చేయాల్సి ఉంటుంది. దీనిపై అభ్యంతరాలను అధిగమించిన తర్వాతే రిజిస్ట్రేషన్లు నిలిపివేయాలని సూచించాల్సి ఉంది. ఈ ప్రక్రియ సజావుగా సాగకపోవడంతో అక్రమార్కులకు వరంగా మారింది.

అంత యంత్రాంగమేది?

ప్రభుత్వాలు వివిధ అవసరాల కోసం భూసేకరణ చేపట్టాల్సి వచ్చినప్పుడు నోటిఫికేషన్ జారీ చేస్తాయి. ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరిస్తాయి. ఒక్కోసారి కొన్ని సర్వే నెంబర్లపై కుప్పలుతెప్పలుగా ఫిర్యాదులు వస్తుంటాయి. వాటన్నింటినీ రెవెన్యూ అధికారులు పరిష్కరించిన తర్వాతే భూసేకరణ చేయడం ఆనవాయితీ. అలాంటిది ప్రతి గ్రామంలోని ప్రభుత్వ, డీకేటీ, వక్ఫ్ భూముల సర్వే నెంబర్లతో నోటిఫికేషన్ జారీ చేసి.. అభ్యంతరాలను పరిష్కరించడం అంత సులువైంది కాదు. దీంతో రెవెన్యూ అధికారులు కొద్ది రోజులుగా గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయడం లేదు. ఇక దేవాదాయ శాఖలో సిబ్బంది కొరత కారణంగా వారు తమ భూముల వివరాలు ఆరా తీసే స్థితిలో లేరు. ఈ క్రమంలో అక్రమార్కులు ప్రభుత్వ ఆస్తులను తమ అధీనంలోకి తెచ్చుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

న్యాయస్థానం ఏం చెప్పిందంటే..?

వేల సంఖ్యలో భూవివాదాలపై పిటిషన్లు దాఖలు కావడంతో న్యాయస్థానం స్పందిస్తూ.. ఇలాంటి కేసులు ఎన్ని ఉన్నాయో తెలిపాలంటూ ప్రభుత్వాన్ని ఆదేశించింది. రెండు రాష్ట్రాల్లో కలిపి సుమారు 2500 వరకూ పిటిషన్లు ఉన్నట్లు గుర్తించింది. దీనిపై సమగ్ర విచారణ అనంతరం 2015లో తీర్పునిచ్చింది. ప్రభుత్వ, డీకేటీ భూముల రిజిస్ట్రేషన్లను నిలిపివేయాల్సిందిగా సూచిస్తూ నివేదిక ఇచ్చే అధికారం జిల్లా కలెక్టర్‌కు అప్పగించింది. దేవాదాయ, వక్ఫ్ భూముల వ్యవహారాలను ఆయా శాఖల కమిషనర్లు, భూసేకరణకు చెందిన వాటి వివరాలను ఆర్డీవో, ఆపై స్థాయి అధికారులు రిజిస్ట్రేషన్ శాఖకు పంపించాల్సిందిగా స్పష్టం చేసింది. ఈ ఉత్తర్వులు వెలువడిన మూడు నెలల్లోగా జాబితాను రిజిస్ట్రేషన్ల శాఖకు అందించాల్సిందిగా అందులో పేర్కొంది.

రెండు డివిజన్లు అందజేత

చిత్తూరు జిల్లా పరిధిలో రెండు రెవెన్యూ డివిజన్ల వివరాలను ఇప్పటికే జిల్లా కలెక్టర్ రిజిస్ట్రేషన్ల శాఖకు అందజేశారు. తిరుపతి సబ్‌డివిజన్ పరిధిలోని 15 మండలాల వివరాలు మాత్రం ఇప్పటికీ కలెక్టర్ ద్వారా రిజిస్ట్రేషన్ శాఖకు చేరలేదు. ఇతర రెవెన్యూ డివిజన్ల కంటే కూడా తిరుపతిలోనే భూముల క్రయవిక్రయాలు, వివాదాలు ఎక్కువ. దేవాదాయ, హథీరాంజీ మఠం, వక్ఫ్‌కు చెందిన వందలాది ఎకరాల స్థలాలు వివాదాల్లో ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో తిరుపతి సబ్‌డివిజన్‌కు చెందిన వివరాలు రిజిస్ట్రేషన్ శాఖకు చేరకపోవడం అనేక సమస్యలకు దారి తీస్తోంది. అక్రమార్కులు న్యాయస్థానాల్లో నకిలీ ధ్రువపత్రాలతో పిటిషన్లు వేసి, తాత్కాలిక ఉత్తర్వులు తెచ్చుకొని భూముల రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారు. దీనిపై అభ్యంతరాలు వ్యక్తం చేసిన కారణంగా రిజిస్ట్రేషన్ శాఖ ఉద్యోగులు కోర్టులకు ఎక్కాల్సి వస్తోంది. తిరుపతి సబ్‌డివిజన్‌లోని ప్రభుత్వ, డీకేటీ, దేవాదాయ శాఖ స్థలాల వివరాలను కలెక్టర్ ద్వారా అందించాలని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదు. దీనిపై జిల్లా రిజిస్ట్రార్ రిజిస్ట్రేషన్ శాఖ ఐజీకి సమాచారమిచ్చారు. గతంలో ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి జిల్లా కలెక్టర్‌కు లేఖ రాశారు. అయినా రెవెన్యూ యంత్రాంగం నుంచి స్పందన కొరవడింది. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని నిర్దిష్టమైన వ్యవధిలోగా రిజిస్ట్రేషన్ శాఖకు సమాచారం అందించాలని తహసీల్దార్లను ఆదేశించాల్సిన అవసరం కన్పిస్తోంది.

తితిదే సమన్వయంతో సేవలు

(మొదటి పేజీ తరువాయి) రోజున 1.50 లక్షల నుంచి 2 లక్షల మంది భక్తులను తరలించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని డీఎంలకు సూచించారు. శ్రీవారి భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తితిదే అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. గరుడోత్సవం రోజున స్థానికుల కోసం ఉచిత సర్వీసులు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి బస్టాండ్‌కు, అలిపిరికి నడపాలని కోరారు. గత ఏడాది ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పటిష్ఠమైన ఏర్పాట్లు చేసుకోవాలని, కండీషన్‌లో ఉన్న సర్వీసులను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.



డీఎంలతో సమావేశమైన ఆర్ఎం వి.నాగశివుడు

తిరుపతి ప్రధాన డిపోకు 15 కొత్త బస్సులు

తిరుపతి రీజియన్‌కు కొత్తగా వచ్చిన 15 ఆల్ట్రా డీలెక్సు బస్సులను డిపోలకు సర్దుబాటు చేశారు. తిరుపతి ప్రధాన డిపో నుంచి 11 పాత సర్వీసులను తొలగించి కొత్త బస్సులు అప్పగిస్తూ సమావేశంలో ఆర్ఎం నిర్ణయం తీసుకున్నారు. కొత్త బస్సుల్లో పది సర్వీసులు తిరుపతి నుంచి చెన్నైకి, మరో మూడు సర్వీసులు శ్రీకాళహస్తి మీదుగా చెన్నైకి నడపాలని నిర్ణయించారు. పాండిచ్చేరికి మరో సర్వీసును నడపాలని, స్పైర్‌గా ఒక సర్వీసును ఉంచాలన్నారు. తొలగించిన 11 పాత సర్వీసులలో 8 కాణిపాకం ఎక్స్‌ప్రెస్‌లను అలిపిరి డిపోకు కేటాయించారు. మరో మూడు సూపర్‌లగ్జరీలను ఎవ్వరికి కేటాయించలేదు. సమావేశంలో తిరుపతి డిప్యూటీ సీటీఎం చంద్రశేఖర్‌రావు, ఏటీఎం భాస్కర్‌రెడ్డి, సీఎంఈ శ్రీనివాసులు, డీఎంలు జి.నాగసుబ్బారెడ్డి, పార్థసారథి, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఆహా ఏమిరుచి.. తినరా మైమరచి..



తిరుపతి పుణ్యక్షేత్రానికి నిత్యం 70 మంది డ్రైవర్లు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ వంటలు తయారు చేసుకుని భోజనం చేసి తిరిగి వెళుతుంటారు. ఇందులో 660 కిలోమీటర్ల దూరంలోని కాకినాడ, 470 కిలోమీటర్ల దూరంలోని ఏలూరు, 608 కిలోమీటర్ల దూరంలోని అమలాపురం, 380 కిలోమీటర్ల దూరంలోని సత్తెనపల్లి, నరసరావుపేట, 450 కిలోమీటర్ల దూరంలోని గుడివాడ, 800 కిలోమీటర్ల దూరంలోని భద్రాచలం ప్రాంతాల నుంచి ప్రతిరోజూ సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 7 గంటల మధ్య బయలుదేరి మరుసటిరోజు తెల్లవారు జామున 4.30 గంటల నుంచి ఉదయం 6 గంటలలోపు తిరుపతికి చేరుకుంటారు. తిరుపతికి చేరుకున్న వెంటనే తమకు కేటాయించిన విశ్రాంతి ప్రదేశాలకు చేరుకుని స్నానం చేసి టిఫిన్ తింటారు. కొద్దిసేపు విశ్రాంతి తీసుకుని మధ్యాహ్నం స్వయంగా వంటలు చేసుకుని తిని నిద్రకు ఉపక్రమిస్తారు. రాత్రికాగానే విధుల్లో చేరి వారివారి డిపోలకు చేరుకుంటారు.





రుచికరమైన వంటలు

తిరుపతికి చేరుకునే డ్రైవర్లు పది మంది చొప్పున బృందాలుగా విడిపోయి స్వయంగా వంటలు చేసుకుంటారు. ముందుగా ఒక్కొక్కరు రూ.30 నుంచి రూ.40 వంతున వసూలు చేసుకుని అవసరమైన బియ్యం, చికెన్, గుడ్లు, కూరగాయలు కొనుగోలు చేసి తెచ్చుకుంటారు. ఆ తరువాత అందరూ కలిసి వంట పని పడతారు. తమ వెంట బస్సుల్లో తెచ్చుకున్న విద్యుత్ స్టౌవ్‌పై వంటలు చేసుకుంటారు. గృహిణులు కూడా చేయని విధంగా పలు రకాల చెట్నీలు, చికెన్, ఘుమ ఘుమ లాడే వివిధ రకాల కూరలు, రసం, కోడి గుడ్డు కూర చేసుకుని బస్టాండ్‌లో ప్రయాణికుల ముక్కుపుటాలు అదరగొడతారు. హోటల్లో కూడా దొరకని వంటలు వీరి సొంతం. వంటల్లో చేయి తిరిగిన డ్రైవర్లకు వండే పని అప్పగిస్తారు. మిగతావారు కూరగాయలు తరగడం, గిన్నెలు శుభ్రం చేయడం, మసాలాలు రోలులో దంచే పని అందుకుంటారు.

- బహుదూరపు డ్రైవర్లు.. రుచికరమైన వంటలు..
- స్వయంపాకంతో ఆరోగ్యబాట

ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చడం వారి విధి. వారిని క్షేమంగా చేర్చాలంటే డ్రైవర్ల ఆరోగ్యం బాగుండాలి. అందుకే స్వయంపాకంతో తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నారు.. రెండు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుంచి తిరుపతికి వచ్చే ఆర్టీసీ డ్రైవర్లు. వీరు ఎక్కడంటే అక్కడ భోజనం చేసి అనారోగ్యం పాలవకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. తిరుపతి బస్టాండ్‌లోని డ్రైవర్లకు కేటాయించిన ప్రదేశంలో నోరూరించే వంటలు తయారు చేసుకుని తింటున్నారు. తద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే కాదు.. ఖర్చులను ఆదా చేసుకుంటున్నారు. - న్యూస్‌టుడే, తిరుపతి(ఆర్టీసీ)



రుచికరమైన వంటలు ఆరగిస్తున్న ఆర్టీసీ డ్రైవర్లు

సంతృప్తిగా తింటాం

బస్సు ప్రయాణంలో డీఎంలు చెప్పిన చోటే రాత్రివేళ భోజనానికి బస్సులు నిలపాల్సి వస్తోంది. అక్కడ వారు పెట్టిందే తినాలి. అక్కడ సంతృప్తిగా తినలేం. తిరుపతిలోని పలు హోటళ్లలో కల్తీ వస్తువులతో వంటలు తయారు చేస్తారని తెలిసింది. అక్కడ భోజనం చేసి ఆరోగ్యం పాడుచేసుకోకుండా మేమే స్వయంగా రుచికరమైన వంటలను తయారు చేసుకుని తింటున్నాం. నేను పది రకాల చికెన్ వంటలు చేస్తా. సంతృప్తిగా తింటాం. కలిసి తినడంలో ఉన్న ఆనందమే వేరు.

- టి.ఎస్.రావు, ఏలూరు, ఆర్టీసీ డ్రైవర్

తయారు చేసే వంటలు ఇవి

సొరకాయ, బీరకాయ కూరలు, మెంతికూర చికెన్, గోంగూర చికెన్, పెరుగు చెట్నీ, చిక్కుడు కాయల కూర, బీరకాయ, టమోటా చెట్నీ, దొసకాయ చెట్నీ, మునక్కాయ సాంబారు తదితర వంటలు చేసుకుని హాయిగా భుజిస్తారు. వీరి వంటల్లో ప్రధానంగా పెరుగు, మజ్జిగ తప్పనిసరిగా ఉంటుంది. బస్సు నడిపేటప్పుడు వేడిచేస్తుందని.. దాన్ని నివారణకు ఈ రెండు పదార్థాలు భోజనంలో వాడుతారు.

వంటలు చేసుకుని తినడంలో తృప్తి

ఎక్కడంటే అక్కడ భోజనం తిని ఆరోగ్యం పాడు చేసుకుంటారేమోనని ఇంట్లోవారు ఆందోళన చెందుతుంటారు. వారు ఆందోళన చెందకుండా స్వయంగా వంటలు చేసుకుని తింటామని భరోసా ఇచ్చాం. మనం స్వయంగా వంటలు చేసుకుని తినడంలో ఉన్న తృప్తి, ఆనందం ఎందులోనూ ఉండదు. నేను 15 రకాల పచ్చళ్లు చేస్తా. ఏ కూరలైనా చేస్తా. మేము హోటల్ పెడితే మా వద్దకు అంతా పరుగులు తీయాల్సిందే. అంత రుచికరంగా వంటలు చేయగలం.

- కొడాలి పెదపాములు, ఆర్టీసీ డ్రైవర్, గుడివాడ



కళా మది.. సేవా హృది!

- వెయ్యి మందికిపైగా ఉచిత శిక్షణ
- గిన్నిస్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో స్థానం
- ఆదర్శం.. నృత్య కళాకారుడు వెంకటేష్

నృత్యం అంటే ఆయనకు ప్రాణం. చిన్నప్పటి నుంచి ఎలాంటి నృత్యాన్ని చూసినా దాన్ని అనుకరించటం అలవాటు. అదే ఆయన్ని నృత్య గురువును చేసింది. ఓ వైపు చదువులో రాణిస్తూ.. మరోవైపు విద్యార్థులకు నృత్యంలో శిక్షణ ఇస్తున్నారు. కళాహృదయ్ సంస్థను ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు నృత్యంపై ఉచిత శిక్షణ అందిస్తున్నారు. బృంద నృత్య ప్రదర్శనలో పాల్గొన్న ఆయనకు గిన్నిస్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో స్థానం లభించింది. స్ఫూర్తిగా నిలిచిన ఆ యువకుడే మదనపల్లెకి చెందిన వెంకటేష్.

- న్యూస్‌టుడే, మదనపల్లె(విద్యావిభాగం)



కథక్, కథాకళి, మణిపురి నృత్యం చేస్తున్న విద్యార్థులు

మదనపల్లెలోని గాంధీపురానికి చెందిన శ్రీనివాసులు, గౌరమ్మల కుమారుడు వెంకటేష్. రెక్కాడితే డొక్కాడని కుటుంబం నుంచి వచ్చిన ఆయన ఇటీవలే డీఎడ్ పూర్తి చేశారు. తొమ్మిదేళ్లుగా నృత్య ప్రదర్శనలు ఇస్తున్నారు. నేర్చుకున్న విద్యను పేద పిల్లలకు అందించాలని నిర్ణయించుకున్నారు. అందుకు నృత్యంలో మెలకువలు నేర్చుకుని ప్రదర్శనల ద్వారా ఎన్నో బహుమతులు సాధించారు. ఆంధ్రా కోలాటం, పంజాబీ బాంగ్రా, రాజస్థానీ కల్బెలియా, గిరిజనుల లంబాడి, కోయదొరల కొమ్ము నృత్యాలను నేర్చుకున్నారు. కథక్, కథాకళి, మణిపురి వంటి నృత్యాలను ఒకే వేదికపై ఒకేసారి ప్రదర్శించడం ఆయన ప్రత్యేకత.

సాధించిన పతకాలు

2012లో శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయ స్థాయిలో, 2013 కలెక్టరేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో జరిగిన యువజనోత్సవాల్లో జిల్లా స్థాయి, రాయలసీమ స్థాయిలో మొదటి స్థానం సాధించారు. స్థానికంగా ఫైన్‌ఆర్ట్స్ అకాడమి ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో మూడు సార్లు మొదటి బహుమతి సొంతం చేసుకున్నారు. కళాత రంగిణి నృత్య పోటీల్లో రెండుసార్లు మొదటి స్థానం సాధించారు. నాలుగో ప్రపంచ తెలుగు మహాసభల్లో జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచారు. నృత్యంతోపాటు మైమ్ ప్రదర్శనలో రెండుసార్లు ఎస్వీయూ నుంచి, చెన్నై సత్యభామ విశ్వవిద్యాలయంలో జరిగిన దక్షిణ భారతదేశ స్థాయి పోటీల్లో మూడో స్థానం సాధించారు. విశాఖపట్టణంలో జరిగిన ఆలిండియా జానపద నృత్య పోటీల్లో మొదటి బహుమతి సొంతం చేసుకున్నారు. ఇటీవల సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలల జోనల్ క్రీడా పోటీల్లో విద్యార్థులతో వినూత్నంగా నృత్యం చేయించి అందరి మన్ననలు అందుకున్నారు.

పురస్కారాలు

ఉచిత కళాసేవకు, సాధించిన విజయాలకు గుర్తింపుగా మదనపల్లెలోని బీటీకళాశాల నుంచి ఫేవరెట్ సన్ ఆఫ్ అనిబిసెంట్ పురస్కారం లభించింది. 2016 జనవరి 12న వివేకానంద జయంతి సందర్భంగా యువ ప్రతిభా పురస్కారం అందుకున్నారు. జానపద కళలను ఆదరిస్తున్నందుకు ఫైన్ ఆర్ట్స్ అకాడమి తరపున ప్రోత్సాహక పురస్కారం లభించింది. ఈ ఏడాది ఏప్రిల్ 8న తిరుపతిలో సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలల ఆధ్వర్యంలో అంబేడ్కర్‌పై పాటలు, నృత్యాలు, నాటికల ప్రదర్శనలో పాల్గొన్న 3500 మంది విద్యార్థుల్లో 75 మంది మదనపల్లె, వాల్మీకిపురం గురుకుల విద్యార్థినులు పాల్గొన్నారు. వీరికి వెంకటేష్ శిక్షణ ఇచ్చారు. అందుకు గిన్నిస్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో స్థానం లభించింది.



సాధించిన పతకాలతో వెంకటేష్

కళలను బతికించటమే లక్ష్యం

ఆంధ్రా జానపద, కథక్, కథాకళి, మణిపురి నృత్యాలను నేర్చుకుని వాటిని వెయ్యి మందికి పైగా విద్యార్థులకు నేర్పించా. మరుగున పడిపోతున్న జానపద, రాష్ట్ర కళలను, వాటి గొప్పదనాన్ని ప్రజలకు తెలిపేందుకు కృషి చేస్తున్నా. ఇందు కోసమే కళాహృదయ్ సంస్థను స్థాపించా. సంస్థ ద్వారా పేద విద్యార్థులకు ఉచితంగా నృత్యంపై శిక్షణ ఇస్తున్నా. నృత్యంలో గుర్తింపురావటం సంతోషంగా ఉంది.

- వెంకటేష్, నృత్య గురువు, మదనపల్లె

స్వచ్ఛమేవ జయతే!

- స్వచ్ఛ సాధనవైపు 'మహిళా' సైన్యం
- మూడేళ్లుగా ప్రతి శనివారం వర్సిటీ, గ్రామాల్లో స్వచ్ఛభారత్
- పరిసరాల పరిశుభ్రతలో మహిళా వర్సిటీ వలంటీర్లు భాగస్వామ్యం



"స్వచ్ఛ భారతాన్ని సాధిద్దాం. ప్రతి మనిషి సంవత్సరానికి వంద గంటలు పరిశుభ్రతకు కేటాయించాలి. 2019 అక్టోబరు 2 మహాత్మా గాంధీ 150వ జయంతి. ఆ రోజుకు స్వచ్ఛభారత్‌ను ఆయనకు కానుకగా ఇద్దాం. గాంధీ కలలు కన్న పరిశుభ్ర భారతావనిని వచ్చే ఐదేళ్లలో సాధించడమే లక్ష్యంగా నేటినుంచి ప్రతి ఒక్కరం పనిచేద్దాం."

- 2014 అక్టోబరు 2వ తేదీన గాంధీ జయంతి సందర్భంగా దేశ ప్రధాని నరేంద్రమోదీ దేశ ప్రజలకు ఇచ్చిన సందేశం



మొక్కలు నాటుతూ..

ప్రధాని మోదీ పిలుపు మేరకు తిరుపతి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ బ్యూరో 2014 నుంచి ప్రతి శనివారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహణకు శ్రీకారం చుట్టింది. వర్సిటీలో బ్యూరో ఆధ్వర్యంలో 12 ఎన్ఎస్ఎస్ యూనిట్లు పని చేస్తున్నాయి. ఒక్కో యూనిట్‌లో వంద మంది విద్యార్థినులు వలంటీర్లుగా పేర్లు నమోదు చేసుకున్నారు. వీరందరూ బృందాలుగా ఏర్పడి వందల సంఖ్యలో శిబిరాలు, అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ప్రధాని మోదీ స్ఫూర్తితో వర్సిటీలో, దత్తత గ్రామాల్లో ప్రతి శనివారం పరిసరాల పరిశుభ్రత, పచ్చదనం- పరిశుభ్రత, స్వచ్ఛభారత్ కార్యక్రమాలను నిర్విరామంగా కొనసాగిస్తున్నారు.

- న్యూస్‌టుడే, మహిళా విశ్వవిద్యాలయం(తిరుపతి)

పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు. అప్పుడే దేశం అన్ని విధాలుగా పురోగతిని సాధిస్తుందని మోదీ చెప్పిన సందేశంతో వర్సిటీ వలంటీర్లు స్వచ్ఛభారత్ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటున్నారు. గతంలో రెండు, నాల్గో శనివారాల్లో పచ్చదనం- పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించేవారు. 2014లో స్వచ్ఛభారత్ కార్యక్రమం ప్రారంభమైనప్పటినుంచి వర్సిటీలో ప్రతి శనివారం స్వచ్ఛభారత్ కార్యక్రమం జరుగుతోంది. శనివారం రోజు వలంటీర్లందరూ వర్సిటీ ఆవరణలోని పిచ్చిమొక్కలు తొలగించడం, చెత్తను బుట్టల్లో వేయడం, తరగతి గదులను శుభ్రం చేయడం, భవనాల్లో బూజును తొలగించడం, ప్రయోగశాలలను శుభ్రం చేసుకోవడం, వర్సిటీ పరిసర ప్రాంతాలు, దత్తత గ్రామాల్లో స్వచ్ఛభారత్ ర్యాలీలు నిర్వహించడం, అవగాహన కార్యక్రమాలు చేపట్టి ప్రజల్ని చైతన్యం చేయడం వంటి కార్యక్రమాలు చేస్తున్నారు.

500కు పైగా కార్యక్రమాలు

గ్రామీణ ప్రాంతాలు, మురికివాడల్లో వలంటీర్లు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలకు స్వచ్ఛభారత్‌పై అవగాహన కల్పిస్తున్నారు. పరిసరాల పరిశుభ్రత వల్ల కలిగే లాభాలను వివరిస్తూ వారిని చైతన్య పరుస్తున్నారు. ఇప్పటికి 500కు పైగా కార్యక్రమాలను నిర్వహించి ఆయా ప్రాంతాల్లో పరిసరాల పరిశుభ్రతలో భాగస్వాములయ్యారు. తడి, పొడి చెత్తను వేరు చేయడంపై అవగాహన కల్పిస్తున్నారు.

70కిపైగా శనివారాల్లో స్వచ్ఛభారత్

గతంలో ప్రతి మూడో శనివారం పచ్చదనం- పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించేవారు. 2014నుంచి కొన్ని నెలలపాటు ప్రతి రెండు, నాల్గో శనివారాలు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ తర్వాత 2014 డిసెంబరు నుంచి ప్రతి శనివారం వర్సిటీలో స్వచ్ఛభారత్ కార్యక్రమం జరుగుతోంది. సెలవు రోజులు పోను ఇప్పటికి 70కిపైగా శనివారాల్లో వలంటీర్లు పరిసరాలను శుభ్రం చేశారు. రోడ్లపై చెత్తను ఊడ్చడం, భవనాల ముందు పిచ్చిమొక్కలను తొలగించడం, పూలు, పండ్ల మొక్కలను నాటి వాటిని సంరక్షించడం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. 'స్వచ్ఛభారత్ సాధన'పై వలంటీర్లు తమ అభిప్రాయాలను ఇలా పంచుకున్నారు.



పిచ్చిమొక్కలను తొలగిస్తున్న వలంటీర్లు

స్ఫూర్తిదాయకంగా నిలవాలి

ప్రధానమంత్రి పిలుపును అందుకుని స్వచ్ఛతకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి. ప్రభుత్వంపై ఆధారపడకుండా స్వచ్ఛందంగా పనులు చేపట్టాలి. ప్రతి శనివారం వర్సిటీలో మేము స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. ఇందులో భాగంగా మా భవనాల ముందున్న పిచ్చిమొక్కలను తొలగించడం, చెత్తను దూరంగా వేయడం, మొక్కలు నాటి వాటిని సంరక్షించే పనులు చేస్తున్నాం. కార్యక్రమాన్ని ఇలాగే కొనసాగిస్తే మోదీ చెప్పినట్లు 2019నాటిని స్వచ్ఛభారత్‌ను సాధించడం సులభం. ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుంటేనే ఇది సాధ్యమవుతుంది.



- నవ్య, వలంటీర్

బాధ్యతగా వ్యవహరించాలి

భారతదేశం మనది. మన పరిసరాలు శుభ్రం చేసుకుంటే దేశం పరిశుభ్రంగా తయారవుతుంది. స్వచ్ఛ భారత్ సాధన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి. మనం, మన ఇల్లు, మన ప్రజలు అనుకుంటేనే ఆరోగ్యకరమైన సమాజ స్థాపన సాధ్యం. నవ సమాజ నిర్మాణం కోసం అంతా భాగస్వాములు కావాలి. స్వచ్ఛభారత్ కార్యక్రమం ఇందుకు వేదిక.



- ప్రశాంతి, వలంటీర్

నిరంతరం కొనసాగిస్తాం



వర్సిటీలో వలంటీర్ల సేవలు అభినందనీయం. ప్రతి వారం వర్సిటీలో స్వచ్ఛభారత్ కార్యక్రమం జరుగుతోంది. వలంటీర్లు స్వయంగా వారంతటవారే వారికి కేటాయించిన ప్రాంతాలకు వెళ్లి పరిసరాలు శుభ్రంగా ఉంచుతున్నారు. పిచ్చిమొక్కలను తొలగిస్తారు. మొక్కలకు పాదులు తీసి నీరు పోస్తారు. రోడ్లపై చెత్తను తీసి చెత్తబుట్టలో వేస్తారు. మోదీ ఆయన ఆశయ సాధనకు వలంటీర్లు కృషి చేస్తున్నారు. చదువుతోపాటు సమాజం పట్ల బాధ్యతగా మెలిగేలా విద్యార్థినులను తీర్చిదిద్దుతున్నాం. వర్సిటీలోనే కాకుండా తిరుపతి చుట్టుపక్కల దత్తత గ్రామాల్లో సైతం వలంటీర్లు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకొస్తున్నారు.

- ఆచార్య సువర్ణలతాదేవి, ఎన్ఎస్ఎస్ బ్యూరో కో-ఆర్డినేటర్

మండీ.. అక్రమాలు దండి!

- మార్కెట్ యార్డులో వ్యాపారుల మాయాజాలం
- దుకాణాలు దక్కించుకుని ఖాళీ చేయని వైనం
- ఆదాయం కోల్పోతున్న యార్డు



తిరుచానూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో మామిడి పండ్ల దుకాణాలు-52, అన్ని పండ్లు విక్రయించే దుకాణాలు -32, అరటి పండ్ల దుకాణాలు-22 ఉన్నాయి. సుమారు 30 మామిడి పండ్ల దుకాణాలు కొన్నేళ్ల కిందట కొంత మంది వ్యాపారులకు కేటాయించారు. వ్యాపారులు సీజన్ సమయంలో నామమాత్రంగా రూ.ఆరు వేల నుంచి రూ.ఏడు వేల వరకు అద్దె చెల్లిస్తున్నారు. మూడు నెలల పాటు పండ్ల వ్యాపారం చేసుకుని, సీజన్ ముగిసిన తర్వాత తిరిగి యార్డుకు స్వాధీనం చేయాల్సి ఉండగా వ్యాపారులు ఏడాది పొడవునా మండీలను తమ ఆధీనంలో ఉంచుకుంటున్నారు. ఫలితంగా మార్కెట్ యార్డు అద్దె కోల్పోతోంది. మార్కెటింగ్ శాఖ అధికారులు వ్యాపారులపై ఒత్తిడి చేస్తే చాలు కొందరు రాజకీయ పలుకుబడిని ఉపయోగించి దుకాణాలు ఖాళీ చేయకుండానే కొనసాగుతున్నారు.

● తిరుచానూరు వ్యవసాయ మార్కెట్ యార్డులోని మండీల్లో మూడు నెలల పాటు మామిడి పండ్ల వ్యాపారం చేసుకుని.. సీజన్ ముగిసిన అనంతరం తిరిగి యార్డుకు స్వాధీనం చేయాలి.

- నిబంధన ఇలా

● సీజన్ ముగిసినా వ్యాపారులు ఏడాది పొడవునా మండీలను తమ ఆధీనంలోనే ఉంచుకుంటున్నారు. కేవలం మూడు నెలలకే అద్దె చెల్లిస్తున్నారు. ఎనిమిది నెలలు పైసా కూడా చెల్లించకుండా తమ ఆధీనంలోనే ఉంచుకుంటున్నారు. అధికారులు నోటీసులు ఇచ్చినా స్పందన ఉండదు. - జరుగుతుంది ఇలా

తిరుచానూరు వ్యవసాయ మార్కెట్ యార్డు.. ఆదాయం వచ్చే యార్డుల్లో ప్రముఖమైంది. ఏటా కోటి రూపాయలకు పైగా ఆదాయం వస్తుంది. ఇక్కడ దుకాణం ఏర్పాటుకు కాస్త స్థలం కావాలంటే చిరు వ్యాపారి ఎంతో శ్రమపడాలి. అధికారుల సహకారం, పలుకుబడి ఉంటే దుకాణం ఏర్పాటుకు అవసరమైన స్థలం దక్కించుకోవడం సులభం. యార్డులో దుకాణాలు దక్కించుకున్న వ్యాపారులు కొందరు ఇక్కడ పండ్ల వ్యాపారం చేయకుండా ఎక్కువ అద్దెకు ఇస్తున్నారు. వచ్చే ఏడాది అదే ప్రదేశంలోనే వ్యాపారం చేయాలని తలచి.. ఖాళీ చేయకుండా తాళం వేసి వెళుతున్నారు. యార్డు అధికారులు ఉదాసీనత.. రాజకీయ పలుకుబడితో వ్యాపారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ఏడాది 20కిపైగా దుకాణాలు ఖాళీ చేయకుండా తాళాలు వేసి వెళ్లిపోయారు. ఫలితంగా ఇప్పటి వరకు రెండునెలల కాలంలో రూ.4 లక్షల ఆదాయం కోల్పోయింది.

- న్యూస్‌టుడే, తిరుచానూరు



గడువు ముగిసినా ఖాళీ చేయని దుకాణాలు ఇవే

ఖాళీ చేయని దుకాణాలు.. 20

మామిడి పండ్ల సీజన్ ప్రారంభ సమయంలో కొత్తగా 20 దుకాణాలను కేటాయించారు. ఏప్రిల్ ప్రారంభంలో వ్యాపారులకు నెలకు రూ.పది వేల వంతున అద్దె ప్రాతిపదికపై దుకాణాలు మంజూరు చేశారు. నిబంధనల ప్రకారం మూడు నెలలు వ్యాపారం చేసుకుని కేటాయించిన స్థలాన్ని ఖాళీ చేసి వెళ్లి పోవాల్సి ఉంది. వ్యాపారులు కొందరు అతి తెలివి ప్రదర్శించి.. గడువు ముగిసిన వెంటనే తమకు కేటాయించిన దుకాణాలకు తాళం వేసుకుని వెళ్లిపోయారు. వచ్చే ఏడాది కూడా తామే వ్యాపారాన్ని కొనసాగించవచ్చనేది వారి ఆలోచన. యార్డు అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడం వ్యాపారులకు కలిసొచ్చినట్లయింది.

అత్యధిక ధరలకు కేటాయింపు

యార్డులో దుకాణాలు దక్కించుకున్న వ్యాపారులు కొందరు ఇక్కడ పండ్ల వ్యాపారం చేయడం లేదు. వారు రూ.పది వేల వంతున దుకాణాలు దక్కించుకుని, వాటిని తిరిగి నెలకు రూ.25 వేల వంతున అత్యధిక అద్దెకి ఇస్తున్నారు. ఇది లాభసాటిగా ఉండడంతో ఎక్కువ మంది దుకాణాలు వదులుకోవడానికి ఆసక్తి చూపడం లేదు.

దుకాణాలు కూల్చి వేస్తాం

దుకాణాల గడువు ముగిసిన వ్యాపారులు తొలగించడం లేదు. అనేక సార్లు నోటీసులు జారీ చేసినా స్పందించడం లేదు. మూడు నెలల కాల వ్యవధి ముగిసి రెండు నెలలు గడుస్తున్నా ఖాళీ చేయకుండా ఇబ్బంది పెడుతున్నారు. వారం రోజుల్లో ఖాళీ చేయకపోతే తామే వాటిని నేలమట్టం చేస్తాం.

- యశ్వంతరావు, మార్కెట్ కమిటీ కార్యదర్శి



రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై అధికారులతో చర్చిస్తున్న జిల్లా పాలనాధికారి ప్రద్యుమ్న



ప్రారంభోత్సవానికి ముస్తాబైన శ్రీపద్మావతి మహిళా వైద్యకళాశాల, ఆసుపత్రి భవనం

రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లలో యంత్రాంగం

పనుల వేగం పెంచండి: కలెక్టర్

తిరుపతి(రెవెన్యూ), న్యూస్‌టుడే: భారతదేశ ప్రథమ పౌరుడు రామ్‌నాథ్ కోవింద్ సెప్టెంబర్ 1, 2 తేదీల్లో తిరుపతి, తిరుమలలో పర్యటించనున్నారు. ఇందుకు సంబంధించిన అధికార ప్రకటన వెలువడాల్సి ఉంది. ఈ క్రమంలో ముందస్తు ఏర్పాట్లలో జిల్లా యంత్రాంగం నిమగ్నమైంది. రాష్ట్రపతి పర్యటనలో భాగంగా ఆయన చేతుల మీదుగా శ్రీపద్మావతి మహిళా వైద్య కళాశాల, ఆసుపత్రి భవనం ప్రారంభోత్సవానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. శ్రీపద్మావతి మహిళా వైద్య కళాశాల, ఆసుపత్రి వెలుపల, లోపల ఏర్పాట్లను ఆదివారం జిల్లా పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్న పరిశీలించారు.

సమయం తక్కువగా ఉంది

సమయం తక్కువగా ఉంది.. రోడ్డు పనులు వేగం పెంచాలని సంబంధిత అధికారులను జిల్లా పాలనాధికారి ఆదేశించారు. విద్యార్థినులతో రాష్ట్రపతి ఇష్టాగోష్ఠి కార్యక్రమానికి తిరుపతి ఎస్వీయూలోని శ్రీనివాస ఆడిటోరియం, తనపల్లి రోడ్డులోని రామానాయుడు కల్యాణ మండపం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. సెప్టెంబర్ 1,2 తేదీల్లో రాష్ట్రపతి పర్యటన ఉంటుందని సూచనప్రాయంగా వెల్లడించారు. పర్యటనకు సంబంధించిన పూర్తి వివరాలు త్వరలో అధికారికంగా తెలియజేస్తామని చెప్పారు. శ్రీపద్మావతి మహిళా వైద్య కళాశాల ఆసుపత్రి ఆవరణం సుందరీకరణ పనులు రేపటిలోపల పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. 1వ తేదీ శుక్రవారం సాయంత్రం రాష్ట్రపతి పర్యటన ఉంటుందని, తిరుపతి విమానాశ్రయం నుంచి తిరుమలకు రోడ్డు మార్గాన బయలుదేరి వెళ్తారని తెలిపారు. ఆ రోజు రాత్రి తిరుమలలో రాష్ట్రపతి బస చేస్తారని తెలిపారు. 2వ తేదీ తిరుపతిలోని శ్రీపద్మావతి మహిళా వైద్య కళాశాల, ఆసుపత్రి భవనాన్ని ప్రారంభిస్తారని వివరించారు. పర్యటనలో రాష్ట్ర గవర్నర్ నరసింహన్, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హాజరుకానున్నట్లు చెప్పారు. జిల్లా పాలనాధికారితో పాటు తిరుపతి అర్బన్ ఎస్పీ అభిషేక్ మహంతి, తిరుపతి సబ్‌కలెక్టర్ నిశాంత్‌కుమార్, స్విమ్స్ డైరెక్టర్ టీఎస్. రవికుమార్, జేసీ-2 చంద్రమౌళి, సంజీవరెడ్డి, అర్బన్, రూరల్ తహసీల్దార్లు చంద్రమోహన్, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీయూలో ముగిసిన డీఎస్‌టీ కార్యశాల

తిరుపతి(ఎస్వీ విశ్వవిద్యాలయం), న్యూస్‌టుడే: శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం వేదికగా రెండు రోజుల పాటు జరిగిన 'డీఎస్‌టీ ఇన్‌స్పైర్ గ్రూప్ మానిటరింగ్ వర్క్‌షాప్' ఆదివారంతో ముగిసింది. ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఈసీ మెంబర్ డాక్టర్ రాటకొండ గురుప్రసాద్, కో-ఆర్డినేటర్ ఆచార్య శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ డీఎస్‌టీకి సంబంధించిన వర్క్‌షాప్ ఎస్వీయూ కేంద్రంగా జరగడంతో వర్సిటీ ఖ్యాతి మరింతగా విస్తరించిందన్నారు. శాస్త్ర, సాంకేతిక రంగాల వైపు భారతీయ విద్యార్థులను ఏ విధంగా ప్రోత్సహించాలన్న కీలక అంశంపై ఎస్వీయూ కేంద్రంగా చర్చలు జరగడం శుభపరిణామమన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రతినిధులు, పరిశోధకులు పాల్గొన్నారు.

ముద్రగడ పాదయాత్రను అడ్డుకోవద్దు

కృష్ణదేవరాయకూడలి(తిరుపతి), న్యూస్‌టుడే: కాపు, బలిజ జాతికోసం ముద్రగడ పద్మనాభం చేపట్టిన చలో వీరవరం పాదయాత్రను రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకోవద్దని రాష్ట్ర కాపునేత, వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోకల అశోక్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో అన్నారు. ముద్రగడ జాతికోసం పాదయాత్ర చేస్తానంటే రాష్ట్ర సర్కారు పోలీసులతో అడ్డుకుంటున్నట్లు ఆరోపించారు. కాపులు, బలిజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని నిలుపుకోవాలని డిమాండ్ చేశారు.

సెప్టెంబర్‌లో 'హెలీ'సేవలు..



సురేష్‌కుమార్‌రెడ్డి

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: సెప్టెంబర్ రెండోవారంలో తిరుపతిలో హెలిటూరిజం ప్యాకేజికి పారంభించేందుకు ఏర్పాటు చేసినట్లు పర్యాటకశాఖ డివిజనల్ మేనేజరు (డీవీఎం) సురేష్‌కుమార్‌రెడ్డి తెలిపారు. బి.కొత్తకోట మండలంలోని పర్యటక కేంద్రమైన హార్సిలీహిల్స్‌కు విచ్చేసిన ఆయన ఆదివారం పర్యాటక ప్రాంగణంలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీవీఎం విలేకరులతో మాట్లాడుతూ 'తిరుపతి నుంచి వివిధ ప్రాంతాలను విహంగ వీక్షణం ద్వారా పర్యాటకులు చూసే అవకాశం కల్పించనున్నాం. ఇప్పటికే ఓ ప్రైవేటు హెలికాప్టర్ సంస్థతో ఒప్పందాన్ని కుదుర్చుకున్నాం. అయితే వివిధశాఖల నుంచి అనుమతులకోసం ఎదురుచూస్తున్నాం. తిరుపతి పరిసర ప్రాంతాలతో పాటు కాణిపాకం, శ్రీకాళహస్తి, హార్సిలీహిల్స్‌లకు హెలికాప్టర్ సర్వీసులను ప్రారంభించడానికి కసరత్తు జరుగుతోంది. ప్రైవేటువ్యక్తులు ఎవ్వరైనా హెలికాప్టర్‌ను అద్దెకు తీసుకునే వెసులుబాటును పరిశీలిస్తున్నాం. ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాపర్యటకశాఖకు రూ.2.50 కోట్ల అదనపు రాబడి వచ్చిందని, పర్యటకుల రద్దీ ఆశాజనకంగా ఉంది. కర్ణాటక ఆర్టీసీ సంస్థతో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు ప్యాకేజీలు విజయవంతంగా నడుస్తున్నాయి. ప్రతిరోజూ రెండు బస్సులు కర్ణాటక నుంచి తిరుపతికి భక్తులను చేరవేస్తున్నాయి. మైసూరు, గుల్బర్గా నుంచి బస్సులను నడపాలని అధికారులు కోరుతున్నారు. కుప్పం పర్యటక విభాగపు నిర్వహణ బాధ్యతలను టెండర్ల ద్వారా ప్రైవేటు సంస్థకు అప్పగించాం. పులిగుండు, నగరి యూనిట్లను ప్రైవేటు సంస్థలకు ఇచ్చేందుకు రీటెండర్లను పిలుస్తాం. రూ.2 కోట్లతో హార్సిలీహిల్స్‌లో చేపట్టిన అభివృద్ధి పనులను వచ్చే వేసవి సీజన్‌లోపు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఈ యూనిట్ ఆర్థిక సంవత్సరంలో లాభదాయకంగా నడుస్తోంది. ఇప్పటికే రూ.34 లక్షల మేర లాభాలు అర్జించామని' తెలిపారు. పర్యటకశాఖ మేనేజరు మురళితో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్ఆర్‌పురంలో కొత్త మలుపు

తన సంతకాన్ని ఫోర్జరీ చేశారంటూ పోలీసులకు ఫిర్యాదు చేసిన తహసీల్దార్

శ్రీరంగరాజపురం, న్యూస్‌టుడే: మండలంలో సంచలనం రేపిన నకిలీ పాసుపుస్తకాల తయారీ అంశం కొత్త మలుపు తిరిగింది. నకిలీ పుస్తకాలు, ఫోర్జరీ సంతకాలపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ తంతులో రెవెన్యూ అధికారుల హస్తం ఉందని 'ఈనాడు' గతంలోనే తేల్చి చెప్పింది. ఇక్కడ రెవెన్యూ అధికారులు నకిలీ పాసుపుస్తకాలు తయారుచేసి బ్యాంకుల్లో రుణాలు తీసుకుంటున్నారని జులై 24న 'ఈనాడు' జిల్లా సంచికలో కథనం ప్రచురితమైంది. స్పందించిన కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న చిత్తూరు ఆర్డీవో కోదండరామిరెడ్డితో విచారణ జరిపించారు. ఆర్డీవో నివేదికను కలెక్టర్‌కు అందించారు. చర్యలు తీసుకోవాల్సి ఉంది. తాజాగా శనివారం తన సంతకాలు ఫోర్జరీ చేశారని, సిబ్బంది సహకారంతో డిజిటల్ సైన్ ఉపయోగించి ఇతర రాష్ట్రాల నుంచి భూములకు సంబంధించిన వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేశారని తహసీల్దారు వెంకటలక్ష్మమ్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాసంతి తెలిపారు. ఈ విషయంపై పూర్తిస్థాయిలో విచారించి చర్యలు తీసుకుంటామని ఎస్సై వివరించారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: మానసిక ఒత్తిడి తగ్గడానికి సోమవారం చేయాల్సిన దానాలు? ధూమ్ర వర్ణ గణపతిని పూజిస్తే వాస్తుదోషాలు పోతాయా? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: బలరామకృష్ణులు (రాజశేఖర్, రమ్యకృష్ణ).

మధ్యాహ్నం

12-00: స్పెషల్ అభి'రుచి': ఘుమఘుమలు 'టమేటో పలావు', మీచేతివంట 'బజ్జీమిర్చికూర', 'వంకాయపల్లీకుర్మా', జస్ట్ ఎమినిట్ 'మిరియాలగారెలు' తయారు చేసే విధానం. ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00:వసంతం(డైలీ సీరియల్), 04-30: ఢీ 10 (రిపీట్), 06-00: శ్రీభాగవతం (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఆలీతో సరదాగా: నటి సితార, నటుడు రాజారవీంద్రలతో.., 10-30: సినీవారం: (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00జబర్దస్త్ రిమిక్స్
01:00 మైకేల్ మదన్ కామరాజు రిపీట్
01:15 ది బ్రేకప్ కన్సల్టంట్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యో రామ రిపీట్
03:30 హంగామా రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 ఈ-జంక్షన్
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 నా షో నా ఇష్టం రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
- ★ డా.ఈటీవీ – (ఉ.6:30, 11:00, మ.3:30, సా.7:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 11:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.5:00, రా.10:30)
- ★ అమృతం (ఉ.8:00, మ.12:30, రా.8:00)
- ★ హెల్దీ & టేస్టీ – (ఉ.8:30, మ.01:00, రా.8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ.9:00, మ.03:00, సా.4:00, రా.9:00)
- ★ ఆయుష్ (ఉ.9:30)
- ★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (ఉ.10:00)
- ★ అందరికి ఆరోగ్యం (ఉ.10:30)
- ★ విహారి (మ.12:00, సా.6:30, రా.10:00)
- ★ హెల్దీ డయాబెటిక్ - (మ.1:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (మ.2:00, రా.7:00)
- ★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (మ.2:30, రా.9:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: మాయా మోహిని (నరసింహరాజు, స్మిత), 10-00: మార్నింగ్ షో: మాయదారి మరిది (సుమన్, మహాలక్ష్మి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: అల్లుడుగారు (మోహన్‌బాబు, శోభన), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: కడపరెడ్డెమ్మ (శారద), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: సతీసావిత్రి (ఏఎన్నార్, ఎస్.వరలక్ష్మి), 10-00: సెకండ్‌షో: బంగారుకాపురం (కృష్ణ, జయప్రద).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - స్పినాచ్ బేసిల్ క్రీప్స్ & సొరకాయ తెలగపిండి రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ష్రింప్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ చికెన్ పాస్తా సలాడ్, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – తమిళ్ మసాలా వడ & గుమ్మడిపండు లడ్డు, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – బనానా చీజ్ పొర్రిడ్జ్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (డయాబెటిక్ రెసిపీ) – గ్రీన్ స్మూతీ, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - అటుకుల ఉప్మా & ఆలూ చిప్స్, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా (తమిళనాడు క్యూసైన్) - కారమణి సుండల్ ఊతప్పం, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – షెజ్వాన్ టోఫు పరోటా, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - ఆపిల్ స్వీట్ బూందీ, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - అవకాడో ఓట్స్ ఛాట్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (మెక్సికన్ స్పెషల్)– మెక్సికన్ ఫ్రైడ్ ఫిష్ & మెక్సికన్ చికెన్ బుర్రిటో, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - పైనాపిల్ రసం, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – యాపిల్ క్రంబుల్స్ కేక్ & స్పెషల్ ఎగ్ నూడిల్స్, మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్ – చిల్లి గార్లిక్ పొటాటోస్, మ.2.30: చోటా షెఫ్ – ఎగ్ సలాడ్, మ.3.30: అతిథి – మీ ఇంటింటి నేస్తం, మ.5.15: స్నాక్స్ - బొబ్బర్ల కుడుములు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 0, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 0, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: సిద్ధి వినాయక ఆలయం, ఆస్టిన్ అమెరికా 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 0, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 0, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 0, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ గణపతి పంచాయతన మందిరం, సాంగ్లీ, మహారాష్ట్ర, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 0, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం,10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 28-08-2017

SVBC (TTD) — **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారిసేవలు (తోమాలసేవ), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - శివుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 పంచారామాలు, 03-30 విష్ణుపురాణం, **సాయంత్రం:** 04-30 క్షేత్ర దర్శిని, 05-00 లైవ్ ఎస్.డి.సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 భక్తిచైతన్యం, 08-30 ధర్మసోపానాలు - శ్రీ చాగంటి, 09-00 ఆలయ దర్శనం - మహారాష్ట్ర, 09-30 దేవిసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనికపర్వం.

భక్తి TV — **ఉదయం:** 06-00 శ్రీ శివ సహస్రం, 06-30 నమకంచమకం, 07-00 అర్చన, 07-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 గణపతి దర్శనం, 08-30 జై..జై గణేశా (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-00 శివస్తోత్రం, 05-30 శ్రీశివసహస్రం, 06-00 నమకంచమకం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 జై..జై గణేశా (లైవ్), 08-30 రామాయణ తరంగిణి, 09-00 మహాగణపతిం, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు — **ఉదయం:** 07-30 ఓంకారం, 08-00 సినిమా: బుజ్జిగాడు, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్‌రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: బలుపు.

మా — **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్‌బాస్, 02-30 బిగ్‌బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్‌బాస్ రిపీట్, 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్‌బాస్, 10-30 బిగ్‌బాస్ రిపీట్.

జెమిని — **ఉదయం:** 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: జానకి వెడ్స్ శ్రీరామ్, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావు (రిపీట్) 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: జేమ్స్ బాండ్, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వునాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 సినిమా: నువ్వొస్తానంటే నేనొద్దంటానా.

HBO — **ఉదయం:** 06-00 జోనా హెక్స్, 07-03 స్పై కిడ్స్2: ఐలాండ్ ఆఫ్ లాస్ట్ డ్రీమ్, 08-55 చార్లీ అండ్ ది చాకొలెట్ ఫ్యాక్టరీ, 10-52 ది డార్క్‌నైట్, **మధ్యాహ్నం:** 01-23 ఐరన్ మ్యాన్ 3, 3-13 డీప్ బ్లూ సీ, **సాయంత్రం:** 05-00 ది ఎకౌంటెంట్, 06-56 జాక్ ది జియంట్ స్లేయర్, **రాత్రి:** 9-00 షావలిన్ సాకర్, 10-49 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2.

వినాయక... వీడ్కోలిక

గంగమ్మ ఒడికి గౌరీ తనయుడు

సందడిగా గణనాథుని నిమజ్జనం


పెద్దపంజాణిలో నిమజ్జనానికి తరలివస్తున్న గణనాథుడు


పీలేరులో గణపయ్యల బారులు


రామసముద్రం: నరసాపురంలో ఊరేగుతున్న వినాయకప్రతిమ


వినాయకసాగర్ నిమజ్జనం వద్ద కోలాహలం



వినాయకసాగర్‌లో గణేశ్ నిమజ్జనం


వినాయక ప్రతిమలతో మహిళలు


చిత్తూరు కట్టమంచి చెరువులో నిమజ్జనానికి ...


గదతో బాలుడు..


శేషపాన్పుపై మహావిష్ణువుగా ఎడ్లబండిపై నిమజ్జనానికి వెళుతున్న గణపతి


పాలసముద్రం: శ్రీకావేరిరాజుపురం చెరువులో గణపతి నిమజ్జనం


వరదయ్యపాలెంలో నిమజ్జనోత్సవంలో ఊరేగుతున్న లంబోదరుడు




పీలేరులో ఆకట్టుకున్న కీలుగుర్రాల వేషాలు


వినాయక సాగరంలో నిమజ్జనం చేస్తున్న దృశ్యం


వినాయకసాగర్ వద్ద అపార్టుమెంట్‌లో మహిళలు, బాలికల నృత్యం


ములకలచెరువులో ఉట్టికొడుతున్న యువకులు


గణపతి బప్పా మోరియా..

TENTH Mathematics

ప్రతిభ

Polynomials

A Polynomial in variable x is an expression containing the sum of a finite number of terms of the form ax^n for any real number 'a' and any whole number 'n'.

Examples of polynomials:

i) $x^2 + 2x + 3$ ii) $\sqrt{2}x + 5$

iii) $\frac{3}{5}x^3 + \frac{2}{7}x^2 + \frac{1}{3}x + 4$

Lets consider the expressions that are not polynomials

i) $10\sqrt{x} + 2$ ii) $5x^{1/3} + 3$

iii) $4x^{-1} + \frac{1}{x^2}$ iv) $1 + x^2 + x^3 + x^4 + ...$

v) $\sqrt{-2}\,x^2 + 5x$

In the first three examples the powers of 'x' are not whole numbers hence these are not polynomials. In the fourth example even though the powers of the variable 'x' are whole numbers, it is the sum of infinite terms hence it is not a polynomial. Also $\sqrt{-2}\,x^2 + 5x$ is not a real polynomial as the coefficient of x^2 is $\sqrt{-2}$ which is not a real number.

Therefore for an expression to be called as a polynomial check for ....

i) Number of terms (must be finite)

ii) Coefficients of various powers of x (must be real numbers)

iii) Various powers of the variable x (must be whole numbers)

★ Try to write three examples for polynomials and three expressions that are not polynomials.

Degree of a polynomial

Consider $p(x) = x^2 + 2x + 1$

The highest power of x in the polynomial p(x) is called as the degree of the polynomial. In the above example it is 2. Hence, p(x) is a polynomial of degree 2 which is called as a quadratic polynomial.

★ The polynomials of degree one are called as Linear polynomials

Ex: $2x + 5$, $\sqrt{3}\,y - 2$

Write a cubic polynomial...

★ The polynomials of degree two are called as quadratic polynomials.

Ex: $\frac{1}{5}x^2 - 2x + 3$, $5y^2 - \sqrt{2}\,y$

★ The polynomials of degree three are called as cubic polynomials

Ex: $3y^3 + 1$, $5p^3 + \frac{1}{3}p + \sqrt{2}\,p + 8$

In general a polynomial in variable x of degree n where 'n' is a natural number is given by $p(x) = a_0x^n + a_1x^{n-1} + a_2x^{n-2} + ... + a_{n-1}x + a_n$ where $a_0, a_1, a_2, ... a_n$ are real numbers and $a_0 \neq 0$.

In general we write ....

★ Linear polynomial as ax + b where a, b are real numbers and $a \neq 0$.

★ Quadratic polynomial as $ax^2 + bx + c$ where a, b and c are real number and $a \neq 0$.

★ Cubic polynomial as $ax^3 + bx^2 + cx + d$ where a, b, c, d are real numbers and $a \neq 0$.

Observe that in the above general forms of writing Linear, Quadratic and Cubic polynomials the condition $a \neq 0$ is necessary.

Q: Why do you think in the polynomial of degree 5, $p(x) = ax^5 + bx^4 + cx^3 + dx^2 + ex + f$ the condition $a \neq 0$ is necessary?

★ If a = 0, the polynomial p (x) reduces to $p(x) = bx^4 + cx^3 + dx^2 + ex + f$ which is a polynomial of degree 4 and not degree 5.

Hence, while writing the general form of the polynomial of degree 5 i.e, $p(x) = ax^5 + bx^4 + cx^3 + dx^2 + ex + f$ it is necessary to write $a \neq 0$.



Writer:
V. Padma Priya
Senior Teacher

★ Try to write general form of the polynomial in x of degree 4 value of the polynomial.

★ Let p(x) be a polynomial and k be any real number then the value of p(x) at x = k is given by p(k).

Q: If $p(x) = x^2 - 8x + 12$ find p(2) and $p\left(\frac{1}{2}\right)$

Sol: $p(x) = x^2 - 8x + 12$

$p(2) = 2^2 - 8 \times 2 + 12$

$= 4 - 16 + 12 = 0$

$p\left(\frac{1}{2}\right) = \left(\frac{1}{2}\right)^2 - 8\left(\frac{1}{2}\right) + 12$

$= \frac{1}{4} - 4 + 12 = \frac{33}{4}$

Zeros of a polynomial

A real number 'k' is said to be the zero of the polynomial p (x) if p (k) = 0.

In the above example p (2) = 0 hence, x = 2 is the zero of the polynomial $p(x) = x^2 - 8x + 12$.

A polynomial of degree n has atmost n zeros.

★ Linear polynomial ax+b has one zero $x = \frac{-b}{a}$

★ Quadratic polynomial has atmost 2 zeros.

Q: Write a Quadratic polynomial that has no real zeros.

Sol: Quadratic polynomials of the form $ax^2 + b$ has no real zeros.

Ex: $2x^2 + 5$ has no real zeros

As $x = \pm\sqrt{\frac{-5}{2}}$ are not real number.

Q: Write a Quadratic polynomial that has one zero.

Sol: A Quadartic polynomial that can be expressed as $(a + b)^2$ or $(a - b)^2$ has one zero.

Ex: $x^2 - 4x + 4$ It can be written as $(x - 2)^2$, has one zero, x = 2.

Ex: $x^2 + 6x + 9$

It can be written as $(x + 3)^2$, has one zero x = –3

★ Quadratic polynomial of the form ax^2 has one zero x = 0.

Q: Write a Quadratic polynomial with three terms that has no real zeros.

A: The Quadratic polynomial with three terms i.e, $ax^2 + bx + c$ has no real zeros if $4ac > b^2$

For ex: $2x^2 + 3x + 5$ has no real zeroes. Here a = 2, b = 3, c = 5; $4ac = 4 \times 2 \times 5 = 40 > 9$.

★ Try to write a polynomial of degree 8 with 5 terms.

★ Try to write a cubic polynomial with 2 terms that has one zero.

★ Try to write a quadratic polynomial with two terms that has no zero.

BANK EXAMS

Quantitative Aptitude

The area of the rectangle...

Directions (Q.1 - 5): In each of the following questions, a question is followed by information given in three statements. You have to study the question along with the statements and decide, the information given in which of the statement(s) is necessary to answer the question.

1. What is the area of a right-angled triangle?

I. The base of the triangle is X cm.

II. The height of the triangle is Y cm.

III. The hypotenuse of the triangle is 2 cm.

1) Only I & II 2) Only II 3) Only II & III 4) Any two of the three 5) None of these

2. What is the average age of the six members A, B, C, D, E & F in a family?

I. Total age of D & E is 14 years.

II. Average age of A, B, C and F is 50 years.

III. Average age of A, B, D and E is 40 years.

1) Only I & II 2) Only I & III 3) Only II & III 4) All I, II & III 5) None

3. What is the rate of interest pcpa?

I. The amount doubles itself a simple interest in 10 years.

II. The difference between the compound interest and the simple interest on an amount of Rs.15,000 in two years is Rs.150.

III. The compound interest accrued in 8 years is more than the amount (principal).

1) Only I 2) Only II 3) Only II & III 4) Only I & III 5) Only either I or II

4. What are the marks scored by Abhijit in English?

I. The marks scored by Abhijit in Maths is more than his marks in science by 20.

II. Total marks scored by Abhijit in Maths, Science and English is 198.

III. The marks scored by Abhijit in Science is more than his marks in English by 12.

1) Any two of the three 2) Only II & III 3) All I, II & III 4) The question cannot be answered even with the information in all the three statements 5) None of these

5. In how many days will B alone complete the work?

I. A and B together can complete the work in 8 days.

II. B and C together can complete the work in 10 days.

III. A and C together can complete the work in 12 days.

1) Only I & II 2) Only II & III 3) All I, II & III 4) The question cannot be answered even with the information in all the three statements. 5) None of these

6. The length of a rectangle is three-fifth of the side of a square. The radius of a circle is equal to side of the square. The circumference of the circle is 132 cm. What is the area of the rectangle if the breadth of the rectangle is 8 cm?

1) 112.4 sq. cm. 2) 104.2 sq. cm. 3) 100.8 sq. cm. 4) Cannot be determined 5) None of these



Writer:
- Dr. G.S. Giridhar
Director, RACE Institute

7. Five-ninth of a number is equal to twenty five percent of second number. Second number is equal to one-fourth of third number. The value of third number is 2960. What is 30 percent of first number?

1) 88.8 2) 99.9 3) 66.6 4) Cannot be determined 5) None of these

8. Smallest side of a right angled triangle is 8 cm less than the side of a square of perimeter 56 cm. Second largest side of the right angled triangle is 4 cm less than the length of rectangle of area 96 sq. cm. and breadth 8 cm. What is the largest side of the right angled triangle?

1) 20 cm 2) 12 cm 3) 10 cm 4) 15 cm 5) None of these

Key with Solutions

1-4; Are of right-angled triangle

$= \frac{1}{2} \times l \times b \times h$ and hypotenuse

$= \sqrt{b^2 + h^2}$

Combining any two of the three given statements we can find the area of the triangle

2-1; From I and II we can only find the average ages of the family.

3-5; Only either I or II.

4-3; Marks obtained by Abhijit in English → E

Marks obtained by Abhijit in Science → S

Marks obtained by Abhijit in Math → M

We got the following equations

M = S + 20, M + S + E = 198, S = E + 12

We need all the three statements to solve the equations.

5-3; We need all three equations to solve the equation.

6-3; $2\pi r = 132$

$\Rightarrow 2 \times \frac{22}{7} \times r = 132$

$\Rightarrow r = \frac{132 \times 7}{2 \times 22} = 21c\ m$

∴ Side of square = 21 cm

∴ Length of the rectangle $= \frac{3 \times 21}{5}$ cm

∴ Area of the rectangle $= \frac{3 \times 21}{5} \times 8$

= 100.8 sq.cm.

7-2; Second number $= \frac{1}{4} \times 2960 = 740$

∴ First number $\times \frac{5}{9} = \frac{740 \times 25}{100}$

⇒ First number $= \frac{740}{4} \times \frac{9}{5} = 333$

∴ 30% of 333 $= \frac{333 \times 30}{100} = 99.9$

8-3; Side of a square $= \frac{\text{Perimeter}}{4} = \frac{56}{4} = 14$ cm

∴ Smallest side of the right angled triangle = 14 – 8 = 6 cm.

Length of rectangle $= \frac{\text{Area}}{\text{Breadth}} = \frac{96}{8} = 12$ cm

∴ Second side of the triangle =12 – 4 = 8 cm

∴ Hypotenuse of the right angled triangle

$= \sqrt{6^2 + 8^2} = \sqrt{36 + 64} = \sqrt{100} = 10$ cm

కరెంట్ అఫైర్స్



ఇటీవల మహిళల వన్డే ప్రపంచకప్ టోర్నీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో భారత క్రీడాకారిణి హర్మన్ ప్రీత్‌కౌర్ 171 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచింది.

ప్రతిభ

'ఆనంద లహరి' కార్యక్రమ ఉద్దేశం...?



రచయిత
- సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

1. అయోధ్యలో వివాదాస్పద ప్రాంతంలో రామమందిరం నిర్మాణానికి తమకు అభ్యంతరం లేదని 2017 ఆగస్టు 21 న ప్రకటించిన ఉత్తర్ ప్రదేశ్ షియా సెంట్రల్ వక్ఫ్ బోర్డ్ మండలి ఛైర్మన్ ఎవరు? (దీనికి ప్రతిగా వివాదాస్పద ప్రాంతానికి దూరంగా, ముస్లింలు అత్యధికంగా ఉండే ప్రాంతంలో 'మజీద్ ఎ అమన్' పేరుతో మసీదును నిర్మించాలని కోరారు.)

ఎ) సయ్యద్ వసీం రిజ్వీ బి) మహ్మద్ అజం ఖాన్
సి) మొహిసిన్ రజా డి) బుక్కల్ నవాబ్

2. 2017 ఆగస్టు 21 నుంచి రెండు వారాలపాటు దక్షిణ కొరియా ఏ దేశంతో కలిసి 'ఉల్చి ఫ్రీడం గార్డియన్' పేరిట వార్షిక సంయుక్త సైనిక విన్యాసాలను నిర్వహిస్తోంది?

ఎ) చైనా బి) అమెరికా
సి) రష్యా డి) ఉత్తర కొరియా

3. ఏ రాష్ట్రంలో సంభవించిన వరదల కారణంగా అక్కడ ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన కజిరంగా జాతీయ పార్కులో 2017 ఆగస్టులో 346 జంతువులు మృత్యువాతపడ్డాయి?

ఎ) ఉత్తర్ ప్రదేశ్ బి) బిహార్
సి) ఉత్తరాఖండ్ డి) అసోం

4. ఇటీవల వార్తల్లోకి వచ్చిన 'తల్ అఫర్' నగరం ఏ దేశంలో ఉంది? (ఉగ్రవాద సంస్థ 'ఇస్లామిక్ స్టేట్' నుంచి తల్ అఫర్ నగరాన్ని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు ఈ దేశ సైనిక బలగాలు 2017 ఆగస్టులో దాడులు ప్రారంభించాయి.)

ఎ) లిబియా బి) సిరియా
సి) ఇరాక్ డి) సౌదీ అరేబియా

5. 2018 ఫిఫా ఫుట్‌బాల్ ప్రపంచకప్ పోటీలకు రష్యా చేస్తున్న ఏర్పాట్లను కళ్లకు కట్టేలా 'గో మారడోవియా' పేరుతో ఆకట్టుకునేలా డాక్యుమెంటరీని రూపొందించి, వార్తల్లో నిలిచిన విశాఖపట్నం యువకుడు?

ఎ) వెల్చల సాకేత్‌బాబు బి) సాగి శ్రీహరి వర్మ
సి) అవ్వారు శ్రీనివాసరావు డి) చుక్కా రాజశేఖర్

6. ఇళ్లలో దొంగతనాలను అరికట్టడం, నేర నియంత్రణలో భాగంగా తాళం వేసి ఉన్న ఇళ్ల పర్యవేక్షణ విధానం (LHMS-లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్) యాప్‌ను ఇటీవల ఏ రాష్ట్ర పోలీసులు అందుబాటులోకి తెచ్చారు?

ఎ) ఆంధ్రప్రదేశ్ బి) తమిళనాడు
సి) తెలంగాణ డి) కర్ణాటక

7. రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం రామ్‌నాథ్ కోవింద్ 2017 ఆగస్టు 21 న తొలిసారిగా ఏ నగరంలో పర్యటించారు?

ఎ) లేహ్ బి) గువహటి (గౌహతి)
సి) పోఖ్రాన్ డి) అహ్మదాబాద్

8. తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో రాజ్‌భవన్‌లో ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడుకు ఏ రోజున ఘన సన్మానం జరిగింది? (ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన వెంకయ్యకు సన్మానం చేసిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది.)

ఎ) ఆగస్టు 20 బి) ఆగస్టు 21
సి) ఆగస్టు 22 డి) ఆగస్టు 23

9. ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ క్రిస్టలోగ్రఫీ (ఐయూసీఆర్) - 2017 సదస్సును 2017 ఆగస్టులో ఎక్కడ నిర్వహించారు? (మూడేళ్లకోసారి జరిగే ఈ సదస్సును భారత్‌లో నిర్వహించడం ఇదే తొలిసారి. ఇది 24 వ సదస్సు.)

ఎ) విశాఖపట్నం బి) దిల్లీ
సి) హైదరాబాద్ డి) బెంగళూరు

10. అమెరికా సైనిక బలగాల కమాండర్ ఇన్‌చీఫ్ హోదాలో ఆర్లింగ్టన్‌లోని ఫోర్ట్ మయర్‌లో ఏ రోజున నిర్వహించిన కార్యక్రమంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన దక్షిణాసియా విధానాన్ని ఆవిష్కరించారు?

ఎ) 2017 ఆగస్టు 20 బి) 2017 ఆగస్టు 22
సి) 2017 ఆగస్టు 24 డి) 2017 ఆగస్టు 26

11. ప్రజల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేలా ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను ఏ పేరుతో నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల నిర్ణయించింది? (సామాజిక రుగ్మతలైన వరకట్నం, బాల్యవివాహాలు, లింగవివక్ష, మత్తుపదార్థాలు, కులవివక్ష లాంటి వాటిని రూపుమాపేందుకు దోహదపడేలా కార్యక్రమాలు రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలోని 110 పురపాలక పట్టణాలు, నగరాల్లో ప్రతీ వారాంతంలో 4 గంటలపాటు నిర్వహించనున్నారు.)

ఎ) సంతోష లహరి బి) నవ్వుల హరివిల్లు
సి) విజ్ఞాన వినోదం డి) ఆనంద లహరి

12. రాజా బహదూర్ వెంకటరామారెడ్డి జయంతి వేడుకలు, రెడ్డి హాస్టల్ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఏ రోజున హైదరాబాద్ శివారు బుద్వేల్‌లో విద్యాసంస్థలు, రెడ్డి హాస్టల్ భవన సముదాయానికి సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు?

ఎ) 2017 ఆగస్టు 22 బి) 2017 ఆగస్టు 23
సి) 2017 ఆగస్టు 24 డి) 2017 ఆగస్టు 25

13. ఐఐటీ, ఐఐఎస్‌సీల్లోని పరిశోధక (పీహెచ్‌డీ) విద్యార్థులకు ఇకనుంచి ప్రతినెలా ఎంత మొత్తంలో ఫెలోషిప్ అందించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది? (ప్రస్తుతం ఈ విద్యార్థులకు రూ. 25 వేలు మాత్రమే ఫెలోషిప్ అందుతోంది. ఐయిదేళ్లపాటు వీటిని అందజేస్తారు. వీటిని పొందే సమయంలో విద్యార్థులు ఇతర ఉద్యోగాలు చేసేందుకు వీలుండదు.)

ఎ) రూ. 40 వేలు బి) రూ. 50 వేలు
సి) రూ. 60 వేలు డి) రూ. 70 వేలు

14. 2017 ఆగస్టు 19 న ఏ రాష్ట్రంలోని ఖతౌలి వద్ద పూరీ-హరిద్వార్ కళింగ ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పిన ఘటనలో 23 మంది మరణించారు? (ఒడిశాలోని పూరీ నుంచి ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్ మధ్య 2370 కి.మీ. దూరాన్ని కళింగ ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ 48 గంటల్లో పూర్తి చేస్తుంది).

ఎ) ఉత్తర్ ప్రదేశ్ బి) ఒడిశా
సి) ఉత్తరాఖండ్ డి) పశ్చిమ బంగ

15. ప్రభుత్వ, ప్రయివేట్ స్థలాల్లో వేధింపులు, గృహహింస, ఈవ్‌టీజర్ల నుంచి మహిళలను రక్షించేందుకు 2017 ఆగస్టు 19 న తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన హెల్ప్‌లైన్ నంబరును గుర్తించండి. (మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హైదరాబాద్ సచివాలయంలో ఈ హెల్ప్‌లైన్‌ను ప్రారంభించారు. మహిళలు, బాలికల అక్రమ రవాణాను నిరోధించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించేలా 'స్వరక్ష' పేరిట సదస్సులు నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు.)

ఎ) 161 బి) 171 సి) 181 డి) 191

16. ఏ దేశంలో కుష్ఠువ్యాధి నిర్మూలనకు కృషి చేసి, ఆ దేశ మదర్ థెరిసాగా పేరుపొందిన జర్మనీ వైద్యురాలు రూత్ ఫా 2017 ఆగస్టు 10 న మరణించారు?

ఎ) పాకిస్థాన్ బి) బంగ్లాదేశ్
సి) నేపాల్ డి) శ్రీలంక

17. ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణం కోసం ఎంత అటవీ భూమి మళ్లింపునకు కేంద్ర పర్యావరణ, అటవీశాఖ 2017 ఆగస్టు 17 న ఆమోద ముద్ర వేసింది?

ఎ) 10,444.89 హెక్టార్లు బి) 11,444.89 హెక్టార్లు
సి) 12,444.89 హెక్టార్లు డి) 13,444.89 హెక్టార్లు

18. 2017 ఆగస్టు 2 న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ప్రకటించిన ద్రవ్య పరపతి విధాన సమీక్ష ప్రకారం 2017 జులై 28 నాటికి భారత విదేశీ మారక నిల్వలు ఎంత మొత్తానికి చేరాయి?

ఎ) 192.9 బిలియన్ డాలర్లు
బి) 292.9 బిలియన్ డాలర్లు
సి) 392.9 బిలియన్ డాలర్లు
డి) 492.9 బిలియన్ డాలర్లు

19. కింది అంశాల్లో సరైంది ఏది?

1) ఆవు వల్ల సమకూరే ప్రయోజనాలపై పరిశోధన చేపట్టడానికి ఇటీవల కేంద్ర ప్రభుత్వం 19 మంది సభ్యులతో శాస్త్ర సాంకేతిక మంత్రి హర్షవర్ధన్ నేతృత్వంలో ఒక సంఘాన్ని ఏర్పాటు చేసింది.
2) పంచగవ్య అని పిలిచే ఆవు పాలు, మూత్రం, పేడ, పెరుగు, నెయ్యిలతో వ్యవసాయం, ఆరోగ్యపరంగా, ఇతరత్రా కలిగే ప్రయోజనాలను శాస్త్రీయంగా రుజువు చేసే ప్రాజెక్టులను ఈ సంఘం ఎంపిక చేస్తుంది.
3) ఈ కార్యక్రమానికి ప్రభుత్వం 'సైంటిఫిక్ వాలిడేషన్ అండ్ రిసెర్చ్ ఆన్ పంచగవ్య (ఎస్‌వీఏఆర్‌ఓపీ)'గా నామకరణం చేసింది.
4) ఎస్‌వీఏఆర్‌ఓపీకి మార్గదర్శకత్వం వహించే సంఘం కాలవ్యవధి మూడేళ్లుగా ప్రభుత్వం పేర్కొంది.

ఎ) 1, 2 బి) 1, 2, 3 సి) 1, 3, 4 డి) పైవన్నీ

20. 'ది ఆర్గ్యుమెంటేటివ్ ఇండియన్' అనే డాక్యుమెంటరీని దర్శకుడు సుమన్ ఘోష్ ఎవరి జీవితంపై రూపొందించారు?

ఎ) ఏపీజే అబ్దుల్ కలాం బి) ప్రణబ్ ముఖర్జీ
సి) నరేంద్ర మోదీ డి) అమర్త్యసేన్

21. ఐక్య రాజ్య సమితి ఆర్థిక సామాజిక మండలి (ECOSOC) ఆధ్వర్యంలో సుస్థిరాభివృద్ధిపై 2017 జులైలో న్యూయార్క్‌లో నిర్వహించిన అత్యున్నత రాజకీయ వేదిక (హెచ్‌ఎల్‌పీఎఫ్) సమావేశంలో మన దేశం నుంచి పాల్గొన్న ఏకైక రాష్ట్రం ఏది?

ఎ) ఆంధ్రప్రదేశ్ బి) తమిళనాడు
సి) కర్ణాటక డి) కేరళ

మూగబోయిన బిగ్ బెన్



- దాదాపు రూ. 240 కోట్లతో చేపడుతున్న మరమ్మతులు, ఆధునికీకరణ పనుల కారణంగా లండన్‌లోని ప్రఖ్యాత గడియారం 'బిగ్‌బెన్' 2017 ఆగస్టు 21 న మూగబోయింది.
- వ్యవహారికంగా బిగ్‌బెన్, ది గ్రేట్ బెల్‌గా పిలుస్తున్న ఫ్రటికీ అధికారికంగా దీన్ని ఎలిజబెత్ టవర్‌గా పేర్కొంటారు.
- 13 టన్నుల బరువుండే బిగ్‌బెన్ మళ్లీ 2021 లో మోగనుంది. బిగ్‌బెన్ రోజూ ప్రతి గంటకూ ఒక్కసారి చొప్పున మోగుతుంది. దీనిచుట్టూ ఉండే నాలుగు గంటలు ప్రతి 15 నిమిషాలకు ఒకసారి మోగుతాయి.

22. కింది అంశాల్లో సరైనవి ఏవి?

1) దేశంలో పెట్టుబడులు పెట్టడానికి అనువుగా ఉండే రాష్ట్రాలతో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లైడ్ ఎకనామిక్ రిసెర్చ్ (ఎన్‌సీఏఈఆర్) రూపొందించిన జాబితాలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వరుసగా మూడు, ఐదు స్థానాల్లో నిలిచాయి.
2) ఈ జాబితాలో గుజరాత్ అగ్రస్థానంలో ఉంది.
3) దిల్లీ (2), హరియాణా (4), తమిళనాడు (6), కేరళ (7), మహారాష్ట్ర (8), కర్ణాటక (9), మధ్యప్రదేశ్ (10) తొలి 10 స్థానాల్లో నిలిచాయి.
4) 2016 జాబితాలో కూడా గుజరాత్, దిల్లీ తొలి రెండు స్థానాల్లోనే ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ నాలుగో స్థానంలో, తెలంగాణ 13 వ స్థానంలో ఉన్నాయి.

ఎ) 1, 2 బి) 1, 2, 3 సి) 1, 2, 4 డి) పైవన్నీ

23. కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

1) తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ 2017 ఆగస్టు 19 న భారతీయ ఆహార, వ్యవసాయ మండలి (ఐసీఎఫ్ఏ - ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్) నాయకత్వ పురస్కారానికి ఎంపికయ్యారు.
2) ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ నేతృత్వంలోని నిపుణుల కమిటీ విధాన నాయకత్వ విభాగం కింద కేసీఆర్‌ను పురస్కారానికి ఎంపిక చేసింది.
3) సెప్టెంబరు 5 న దిల్లీలోని తాజ్ ప్యాలెస్‌లో జరిగే ప్రపంచ వ్యవసాయ నాయకత్వ శిఖరాగ్ర సదస్సులో కేసీఆర్ ఈ పురస్కారాన్ని అందుకుంటారు. వ్యవసాయ గ్రామీణాభివృద్ధికి కృషి చేసిన వారికి 2008 నుంచి ఈ పురస్కారాన్ని ఐసీఎఫ్ఏ అందిస్తోంది.
4) తెలంగాణలో వివిధ పథకాల ద్వారా గ్రామీణ ప్రజలు, వ్యవసాయదారుల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు విశేష కృషి చేస్తున్నందుకు కేసీఆర్‌ను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు మండలి ఛైర్మన్ ఎంజే ఖాన్ ప్రకటించారు.

ఎ) 1, 2 బి) 1, 2, 3
సి) 1, 3, 4 డి) పైవన్నీ

జవాబులు

1-ఎ	6-ఎ	11-డి	16-ఎ	21-ఎ
2-బి	7-ఎ	12-ఎ	17-సి	22-డి
3-డి	8-బి	13-డి	18-సి	23-డి.
4-సి	9-సి	14-ఎ	19-డి	
5-బి	10-బి	15-సి	20-డి	

మూడుసార్లు తలాక్ చెల్లదన్న సుప్రీంకోర్టు



- మూడుసార్లు (ట్రిపుల్) తలాక్ చెప్పి విడాకులు తీసుకునేందుకు ముస్లింలలో ఉన్న పద్ధతి చెల్లనేరదని 2017 ఆగస్టు 22 న సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. చాలా కాలం నుంచి వివాదానికి, చర్చోపచర్చలకు తావిస్తున్న ఈ విధానంపై సర్వోన్నత న్యాయస్థానం చరిత్రాత్మకమైన తీర్పునిచ్చింది. ఖురాన్ మూల సూత్రాలకూ ఇది వ్యతిరేకంగా ఉందని వ్యాఖ్యానించింది.
- ఈ మేరకు 3-2 ఆధిక్యతతో ఐయిదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం 395 పేజీలతో సంచలనాత్మక తీర్పు వెలువరించింది. ఏ రకంగా చూసినా ఈ పద్ధతి సరికాదని చెబుతూ, 1400 ఏళ్లుగా ముస్లిం సమాజంలో కొనసాగుతూ వచ్చిన ఆచారానికి తెరదించింది.
- ముమ్మారు తలాక్‌తో విడాకులు ఇవ్వడాన్ని సవాలు చేస్తూ దాఖలైన ఆరు పిటిషన్లపై ధర్మాసనం తాజా తీర్పు వెలువరించింది. సాయరా బానో, ఇష్రత్ జహాన్, గుల్షన్ పర్వీన్, అఫ్రీన్ రెహ్మాన్, అతియా సబ్రీలతో పాటు భారతీయ ముస్లిం మహిళా ఆందోళన్ అనే సంస్థ ఈ పిటిషన్లు దాఖలు చేశాయి.
- ముమ్మారు తలాక్ పద్ధతి రాజ్యాంగ అతిక్రమణేనని, దీన్ని రద్దు చేయాల్సిందేనని జస్టిస్ కురియన్ జోసెఫ్, జస్టిస్ ఆర్.ఎఫ్. నారీమన్, జస్టిస్ యు.యు. లలిత్ అభిప్రాయపడగా, ముమ్మారు తలాక్ అనేది మతపరమైన ఆచారమని, దాన్ని రద్దు చేయకుండా నిలుపు చేసి, ప్రభుత్వం ఒక చట్టం చేయడం మేలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జె.ఎస్. ఖేహర్, జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ తమ తీర్పులో అభిప్రాయపడ్డారు.

హాయ్! బుజ్జీ!!

కష్టాల్ని ఓర్చి పనిచేసినప్పుడే
మనిషికి విజయం విలువ
తెలుస్తుంది
– అబ్దుల్ కలాం

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Quarter = నాలుగో భాగం
- మలయజం = చందనం

చిలిపి ప్రశ్న

సముద్రము మధ్యలో ఏముంటుంది?

ఒకే ప్రశ్న



ఇప్పటి రెండు రూపాయల నాణెం బరువెంతో తెలుసా?

చెప్పుకోండి చూద్దాం

పక్కనున్న పెద్ద కథనం మొత్తం చదివితే ఇక్కడి ఖాళీల్ని పూరించొచ్చు. ఏ రూపాయి ఎక్కడ తయారైందో గుర్తించి గడుల్లో రాయండి.



1



2

అది ఎవరు?




పైనున్న గణపతిని పోలిఉన్న దెవరు?

a


b


c


ఎంతెంత గొప్పంట.. రూపాయి బిళ్లంట!



కొత్తక వింత పాతొక రోత అన్నది సామెత. అందుకే మొన్నొచ్చి తళతళ మెరిసిపోతున్న కొత్త 200 నోటును మనమంతా ఆసక్తిగా చూస్తున్నాం. అది చూసి రూపాయి బిళ్ల చిన్నబోయింది. 'ఇప్పుడిప్పుడు వచ్చిందని అంతా దాన్ని చిత్రంగా చూస్తున్నారు. మరి ఎప్పటి నుంచో ఉన్న మా నాణేల్ని మాత్రం ఎప్పుడూ పట్టించుకోరేం. అసలు పిల్లాడి చేతిలో అమ్మ ఒక్క నాణెం పెట్టిందంటే వాడి ముఖంలో ఆనందం చూడాలి. అసలదీ రూపాయి మజాకా' అంటూ దాని గొప్పలేవో తనే చెప్పడం ప్రారంభించింది.

మన దేశంలో ఐదు, పది వేల నోట్లు ఉండేవి తెల్సా. ఎప్పుడంటే 1954–1978ల మధ్య.

గ్రాఫిక్: పార్థు



మా చరిత్ర ఎంతో ఘనమండీ!

- ప్రపంచంలో మొదటగా డబ్బు నాణేలు వాడిన వాళ్లలో భారతీయులూ ఒకరు. క్రీస్తు పూర్వం ఆరో శతాబ్దం నుంచీ ఇక్కడ మా గలగలున్నాయి.
- 1509-1529ల మధ్య శ్రీకృష్ణదేవరాయలు పాలనలో మా నాణేలన్నీ బంగారంతోనే తయారయ్యేవి. మౌర్యుల కాలంలో వెండి నాణేలే డబ్బులు.
- ఇప్పుడంటే మా విలువ తగ్గి పెద్ద నోట్ల వాడకం పెరిగిపోయిందిగానీ.... మీ తాతలు, ముత్తాతలూ అంతా మమ్మల్నే వాడేవాళ్లు. పైసలతోనే పళ్లూ, కూరగాయల్లాంటివీ కొనుక్కునేవాళ్లు. పైసా, రెండు, మూడు పైసల్లాంటి నాణేలు ఇప్పుడు మీలో ఎంత మందికి తెలుససలు? చూద్దామన్నా కనిపించవిప్పుడు.
- ఇప్పుడు మీరు చూస్తున్న మా నాణేలు 1950 తర్వాత తయారైనవే. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) మమ్మల్ని తయారు చేయిస్తుంది.
- మేమంతా ఓ రకమైన ఉక్కు, నికెల్ లోహాలతో తయారవుతున్నాం.

మా పుట్టుక ఇక్కడేనండీ!

మేమూ, మా అన్నలూ ఎక్కడ నుంచి పుట్టుకొస్తామో తెలుసా? హైదరాబాద్, ముంబయి, కోల్‌కతా, ఉత్తర్‌ప్రదేశ్‌లోని నోయిడాల నుంచి. అక్కడి ప్రభుత్వ తయారీ కేంద్రాల్లో తయారవుతాం.

మేం ఎక్కడ తయారయ్యామన్న దాన్ని మీరు చిటికెలో చెప్పేయొచ్చు. నాణెంపై ఎప్పుడు తయారైందో తెలిసేలా సంవత్సరం సంఖ్య ఉంటుంది కదా. దానికి కిందవైపు చూడండి. అక్కడ గుండ్రటి చుక్క ఉంటే నోయిడా, నక్షత్రం ఉంటే హైదరాబాద్, డైమండ్ ఉంటే ముంబయి, ఏ గుర్తూ లేకపోతే కోల్‌కతాలో తయారయినట్లు అర్థమన్నమాట.

ఆశ్చర్యపోతారండీ!

- ఇంతకీ మా తయారీకి ఎంత ఖర్చవుతుందో తెలుసా? మా పెద్దన్న పది నాణెం తయారీకి ఆరు రూపాయలకు పైగా ఖర్చు పెట్టాల్సిందే.
- మా చిన్నన్న ఐదు రూపాయల నాణేన్ని చూసుంటారు. ఆ మధ్య ఓసారి దీన్ని బంగ్లాదేశ్ వాళ్లు స్మగ్లింగే చేసేసుకున్నారు. ఎందుకనుకుంటున్నారు. గడ్డం గీసుకునే బ్లేడ్‌ల తయారికి. దిట్టంగా ఉండే ఒక ఐదు బిళ్లని కరిగిస్తే ఆరు బ్లేడ్‌లు తయారవుతాయట. వాటిని రెండు రూపాయలకొకటి చొప్పున అమ్మేసేవారు. అంటే ఐదు బిళ్లని కరిగించి 12 రూపాయల విలువైన బ్లేడ్‌లను అమ్మేసేవారన్న మాట. తర్వాత ఈ విషయం మన ప్రభుత్వానికి తెలిసి వీటిని అక్రమ రవాణాని నిలిపేసిందిలేండి.

నవ్వుల జల్లులు!

టీచర్: రామూ! పులికీ, కోడికీ తేడా ఏంటో చెప్పు?
రాము: పులి క్రూర జంతువు, కోడి కూర జంతువు టీచర్!



టీచర్: ఒక భోజనం ప్లేటు 100 రూపాయలైతే రెండు భోజనాలు ఎంతవుతాయిరా?
కిట్టు: రెండు ప్లేట్లే రెండొందలవుతాయి. భోజనంతో కలిపైతే చాలానే ఎక్కువ అవుతాయేమో టీచర్!

- తోట తిరుపతిరావు, విశాఖపట్నం

సుడోకు

5	3				4			
		4	1					
1			9		6		8	3
9	7		3	2		6		
				4				
		3		6	9		7	2
3	5		6		7			4
					2	7		
			8				3	1

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3X3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

అపాయంలో ఉపాయం!

కథ



ఒక చెరువులో ఒకే ఒక్క మొసలి ఉండేది. దానికి అహంకారం ఎక్కువ. అది చేపలతో తానే రాజుగా ప్రకటించుకుంది. చేపలు మొసలికి భయపడి అంగీకరించి, తమను కాపాడే బాధ్యత కూడా రాజుగారిదేనని మొసలితో అన్నాయి. మొసలి అందుకు అంగీకరించింది.

ఒక రోజు ఆకాశం నుంచి వచ్చిన కొంగ నీటిపై నున్న ఒక చేపను తన్నుకుపోయింది. అప్పుడు మిగతా చేపలు మొసలిని తప్పు పట్టాయి. మొసలికి కోపం వచ్చి 'మీకు ఇష్టం లేకపోతే ఈ చెరువు విడిచి, భూమిపైకి వెళ్లిపొండి' అని అంది. చేపలు మారుమాట్లాడకుండా కుక్కిన పేనుల్లా ఉండిపోయాయి. భూమిపైకి వెళ్తే అవి బతకవు గదా!

అప్పుడు చేపల్లోని ఒక తెలివిగల చేప మొసలితోనే కొంగల పని పట్టాలనుకుంది. దాని దగ్గరకు వెళ్లి 'మొసలి మామా! నీవు మమ్మల్ని కాపాడాలి. నీవు నీటికి రాజువు. కాబట్టి మాకు కూడా నీవే రాజువు. అంటే నీవే మా దిక్కు. మాకు నీవు దేవునితో సమానం' అని అంది.

మొసలి పరమానందం చెందింది. ఆ చేపతో 'నేనేం చెయ్యాలి. ఆ కొంగపై నుంచి ఎగిరివచ్చి చేపను తన్నుకుపోయింది. నీటిలో అడుగుపెట్టనీ దాని సంగతి చెబుతా' అని అంది.

అప్పుడు మేధావి చేప 'మొసలి మామా! నీవు పైకి నీ ముఖం కొద్దిగా కనిపించేటట్లు ఉండి చేపలా నటించు, ఆ కొంగ రాగానే దాన్ని నీ నోటితో లాగు' అంటూ సలహా ఇచ్చింది.

కొద్దిసేపటికే పైన ఎగురుతూ వచ్చిన కొంగ మొసలిని చేపగా భ్రమించి, నీటిపైన కనబడి, కనబడనట్లున్న మొసలిని తన ముక్కుతో అందుకోబోయింది. అదే అదనుగా మొసలి దాన్ని నోటితో పట్టి లాగి చంపేసింది. ఇది గమనించిన మిగతా కొంగలు తుర్రుమన్నాయి. చేపలు ఆనందపడ్డాయి. తెలివిగల చేప ఉపాయంతో చేపలకు కొంగ బాధ తప్పి హాయిగా జీవించాయి.

- సంగనబట్ల రామకిష్టయ్య

వంద కొంటే దాతల పేర్లు

ఆర్టీసీ ఆర్ఎం నాగశివుడు వెల్లడి



మదనపల్లె (అర్బన్), న్యూస్‌టుడే : ఆర్టీసీ అందిస్తున్న వనితా కార్డులను 100 కొనుగోలుకు దాతలు ముందుకు వస్తే వాటిపై వారి పేర్లు రాయనున్నట్లు ప్రాంతీయ మేనేజరు(ఆర్ఎం) వి.నాగశివుడు వెల్లడించారు. స్థానిక డిపోలను తనిఖీ చేసేందుకు శనివారం విచ్చేసిన సందర్భంగా ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. కేవలం రూ.వంద విలువ చేసే ప్రతి వనితా కార్డు రెండేళ్లపాటు వినియోగంలో వుంటుందని, రాజకీయంలో ఉండే ప్రతి నాయకుడు రేషన్‌కార్డు కలిగిన కుటుంబానికి ఈ కార్డులు కొనుగోలు చేసి పంపిణీ చేస్తే వారికి ఉపయోగంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు.

రేషన్ డీలర్లకు కార్డుకు రూ.10 ఇస్తాం

ఆర్టీసీ చేపట్టిన వనితా కార్డుల విక్రయంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన రేషన్‌డీలర్లు సహకరిస్తే వారికి ప్రతి కార్డుకు రూ.10 అందజేస్తామని ఆర్ఎం నాగశివుడు ప్రకటించారు. జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో గల ప్రతి రేషన్ డిపో పరిధిలో గల కార్డుదారుల నుంచి రేషన్‌కార్డుల్లో గల కుటుంబ సభ్యులతో కూడిన గ్రూప్ ఫోటోతో పాటు ఆధార్‌కార్డు జిరాక్స్, రేషన్‌కార్డు నకలు, రూ.వంద నగదును సేకరించి తమకు అందజేయాలన్నారు. ప్రభుత్వరంగ సంస్థ అయిన ఆర్టీసీకి తమ వంతుగా రేషన్‌డీలర్లు, రెవెన్యూ అధికారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

బస్సుల్లో పార్శిళ్ల పంపకానికి సిద్ధం

ఆర్టీసీ బస్సుల ద్వారా రాష్ట్రంలో ఏ ప్రాంతం నుంచి ఏ ప్రాంతానికైనా పార్శిళ్లను పంపడానికి ఆర్టీసీ సంస్థ సిద్ధంగా వుందని ఆర్ఎం తెలిపారు. కార్గో సేవల ద్వారా నగరాలకు కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు, పూలు వంటి వాటిని పంపటానికి వీలుందన్నారు.

ప్రమాదాలు చేస్తే కఠిన చర్యలు

జిల్లాలోని ఆయా డిపోల పరిధిలో డ్రైవింగ్‌లో తప్పిదంతో ప్రమాదాలు చేస్తే చోదకులపై కఠిన చర్యలు తప్పవని నాగశివుడు హెచ్చరించారు. జిల్లాలోని పలు డిపోల్లో డ్రైవింగ్ విధానంలో తప్పిదాలున్నాయని, చోదకులు తమ పనితీరును మార్చుకోవాలని సూచించారు.

పశువుల కొట్టం కాదు... పాఠశాల ప్రహరీ

శాంతిపురం, న్యూస్‌టుడే: సహజంగా గ్రామీణ.. అటవీ ప్రాంతాల్లో పశువులు, గొర్రెల పాకల చుట్టూ రక్షణగా ముళ్ల కంచెను ఏర్పాటు చేస్తారు. ఇక్కడ ప్రభుత్వ పాఠశాల చుట్టూ ముళ్ల కంపలతో కంచెను ఏర్పాటు చేసుకున్నారు. వెదురు దబ్బలతో గేటును కూడా నిర్మించారు. శాంతిపురం మండలం కొలమడుగు జడ్పీ ఉన్నత పాఠశాల దుస్థితి ఇది. పాఠశాల ఏర్పాటై పదేళ్లు కావస్తున్నా.. ప్రహరీ నిర్మించడానికి అధికారులు యోచించకపోవడం గమనార్హం.



పాఠశాల ప్రహరీగా ముళ్ల కంచె



తాగునీటి కొళాయిలో వస్తున్న మురుగు నీరు

కొళాయిల్లో మురుగునీరు!

కోతిగుట్ట (పలమనేరు గ్రామీణ) న్యూస్‌టుడే: మండలంలోని పెంగరగుట్ట పంచాయతీ కోతిగుట్టలో తాగునీటి కొళాయిల్లో మురుగునీరు సరఫరా అవుతుండటంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. గ్రామంలో కాలువలు మురుగునీటితో నిండిపోతుండటంతో పక్కనే ఉన్న తాగునీటి కొళాయిల కనెక్షన్లలోకి ఈ మురుగు చేరి తాగునీరు కలుషితమవుతోంది. ఇలా కొళాయిలో మురుగునీరు తరచుగా వస్తుంటుందని గ్రామస్థులు చెబుతున్నారు. దీనితో సమీపంలోని వ్యవసాయ బావుల నుంచి మంచినీటిని తెచ్చుకుంటున్నట్లు తెలిపారు. కొళాయిలలో నీరు కాస్త బాగా వచ్చినప్పుడు ఇతర అవసరాలకు వాడుకుంటున్నామని, ఇళ్ల ముందే కొళాయిలను పెట్టుకొని బావుల నుంచి నీరు తెచ్చుకోవడం ఇబ్బందిగా ఉందని, అధికారులు కాలువలను, తాగునీటి కొళాయిలను మరమ్మతు చేయించాలని కోరుతున్నారు.

29న జిల్లా హ్యాండ్‌బాల్ జట్టు ఎంపిక

తిరుపతి(క్రీడలు), న్యూస్‌టుడే: జిల్లా హ్యాండ్‌బాల్ జట్టును తిరుపతి గ్రామీణ మండలం చింతకాల్వ గ్రామంలో ఈనెల 29న నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడా సంఘం ప్రధాన కార్యదర్శి పోగల శివప్రసాద్‌రాయల్ పేర్కొన్నారు. చింతకాల్వ గ్రామంలోని పోగల కుప్పయ్య హ్యాండ్‌బాల్ క్రీడామైదానంలో మధ్యాహ్నం రెండు గంటలకు పోటీలు ప్రారంభం అవుతాయన్నారు. అభ్యర్థులు 2002 జనవరి ఒకటో తేదీ తర్వాత జన్మించిన వారు అర్హులన్నారు. వివరాలకు చరవాణి 90000 08017 సంప్రదించవచ్చన్నారు. పోటీల్లో ప్రతిభ చూపే వారిని జిల్లా జట్టుకు ఎంపిక చేసి రాష్ట్ర పోటీలకు పంపిస్తామని చెప్పారు.

తెదేపాను విమర్శించే హక్కు వైకాపాకు లేదు

తుడా ఛైర్మన్ నరసింహయాదవ్

తిరుపతి(కొర్లగుంట), న్యూస్‌టుడే: అవినీతి, అక్రమాలకు చిరునామాగా ఉన్న వైకాపాకు తెదేపాను, రాష్ట్ర ముఖ్యమంత్రిని విమర్శించే నైతిక హక్కు లేదని తుడా ఛైర్మన్ నరసింహయాదవ్ అన్నారు. ఆదివారం తిరుపతిలోని తుడా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాకినాడ నగరపాలిక ఎన్నికల సందర్భంగా వైకాపా నాయకుడు కరుణాకర్‌రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు, తెదేపాను విమర్శించడంపై ఆయన మండిపడ్డారు. జగన్ కుటుంబం రాష్ట్రాన్ని దోచుకున్న విషయం సామాన్యునికి సైతం తెలుసని అన్నారు. జగన్ అక్రమాలు, అవినీతి తెదేపా నాయకుల కంటే వైకాపా వారికే బాగా తెలుసని, ముఖ్యంగా కరుణాకర్‌రెడ్డికి మరింత ఎక్కువగా తెలుసని చెప్పారు. జగన్ తండ్రి కాపులకు ఎలాంటి పదవులు అప్పగించారో, చంద్రబాబు ఎంతమందికి మంత్రి పదవులు ఇచ్చారో గుర్తు చేసుకుని మాట్లాడాలని వైకాపా నేతలకు సూచించారు. ముద్రగడ పద్మనాభాన్ని పావుగా వాడుకుని కాపులు, తెదేపాకు మధ్య దూరం పెంచాలని చేసిన ప్రయత్నాలు విఫలం కావడంతో వైకాపా దిక్కుతోచని స్థితిలో ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబుపై స్థాయిని మరిచి మాట్లాడుతున్న వైకాపా నాయకులకు కాకినాడ నగర ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు. సమావేశంలో తెదేపా నాయకులు గుణశేఖర్, దేవా తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తుడా ఛైర్మన్ నరసింహయాదవ్

వినాయక నిమజ్జనోత్సవానికి పటిష్ఠ బందోబస్తు

☛ 700 విగ్రహాల నిమజ్జనం ☛ 350 మంది పోలీసులతో భద్రత

తిరుపతి(విద్య), న్యూస్‌టుడే: మూడు రోజుల పాటు పూజలు అందుకున్న విఘ్ననాథులకు ఆదివారం నిమజ్జనం వేడుకగా జరిగింది. తిరుపతి నగరంలోని వివిధ మండపాల్లో కొలువుదీరిన గణనాథులను ర్యాలీగా డప్పుల సందడి, బాణసంచా వెలుగుల్లో గంగ ఒడికి చేర్చారు. నగరంలోని సుమారు 700 వినాయక విగ్రహాలను ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 350 మంది పోలీసులతో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. ముందుగా తిరుపతి వరసిద్ధి వినాయక మహోత్సవ కమిటీ, పోలీసులు సంయుక్త నిర్ణయించిన ఐదు రూట్లలో సిబ్బందిని ఏర్పాటు చేశారు. వాహనదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా, ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ముందస్తు ప్రణాళికతో నిమజ్జనాన్ని నిర్వహించారు. ఈ ఏడాది నిమజ్జనోత్సవంలో మహిళలు, చిన్నపిల్లలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.



బందోబస్తు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు

రసాయనిక పురుగు మందులు వాడకుండా సస్యరక్షణ

సేంద్రియ ఎరువులను వాడుతూ రైతుకు అందుబాటులో ఉన్న సహజ సస్యరక్షణ పద్ధతులను కూడా పాటిస్తేనే సేంద్రియ సాగులో సరైన దిగుబడులు సాధించవచ్చని పొదిలి వ్యవసాయాధికారి డి.శ్రీనివాసులు తెలియజేశారు.

వేసవి దుక్కులు: వేసవిలో పొలాన్ని లోతుగా దున్నడం ద్వారా నేలలో వృద్ధి చెందే పురుగుల పెరుగుదలను కొంతవరకు నిరోధించవచ్చు. నిద్రావస్థలో ఉన్న పురుగును బయటపడేలా చేయడం ద్వారా పిట్టలకు ఆహారమయ్యేలా చేయవచ్చు. నేల భౌతిక పరిస్థితులను మార్చడం ద్వారా పంట దిగుబడిని అధికం చేయవచ్చు.

అంతరపంటలు: ఒకే పొలంలో రెండు లేదా మూడు పంటలను పండించడం ద్వారా ఏదేని కారణాల వల్ల ఒక పంట దిగుబడిలో రైతు పొందిన నష్టాన్ని రెండవ పంటలో తగ్గించుకోవచ్చు. జొన్న, కంది అంతరపంటలుగా సాగు చేసుకోవడం ద్వారా జొన్న పంట వెన్ను తొడిగే దశలో పక్షులను ఆకర్షిస్తుంది.

ఎర పంటలు: ముఖ్యమైన పంటకు దగ్గర లోనే పురుగులను ఆకట్టుకోవడానికి బంతి మొక్కలను ఎర పంటగా వేయడం ద్వారా కందిని ఆశించే శనగపచ్చ పురుగును అరికట్టవచ్చు. పురుగును ఆకర్షించడానికి బంతి పూల పంట ఉపయోగపడుతుంది.



చేనులో అమర్చిన పంగల కర్రలు

పంగల కర్రల ఏర్పాటు: పురుగులను తిని నాశనం చేయడంలో పక్షులను ముందుగా మనం చెప్పుకోవాలి. ఎకరాకు పది చొప్పున పక్షులు కూర్చునేందుకు పంగల కర్రలను నాటడం ద్వారా శనగపచ్చ పురుగు లార్వాలను తినేలా చేయవచ్చు. కొయ్య దుంగ కాని పంగల కొయ్యకు మట్టి పాత్రను కట్టి, నీటితో నింపి జొన్న గింజలు కలిపి పక్షులను ఆకట్టుకోవచ్చు.

పశువుల పేడ, మూత్రం వాడకం: పశువుల పేడ, మూత్రం మిశ్రమాన్ని ఉపయోగించడం ద్వారా కొంత వరకు పురుగుల అభివృద్ధిని అరికట్టవచ్చు. ఈ మిశ్రమం చల్లినప్పుడు గుడ్లు పెట్టడానికి పురుగులు ఇష్టపడవు. ఈ మిశ్రమాన్ని ఉపయోగించడం ద్వారా పురుగు పెరుగుదలను అరికట్టడం మాత్రమే కాకుండా నేలను సారవంతం చేసి పైరు ఎదుగుదలకు దోహదం చేస్తుంది. ఆశించిన ఫలితాలు రావాలంటే రోజు మధ్యాహ్నం మూడున్నర గంటల తర్వాత ఈ మిశ్రమాన్ని చల్లాలి.

మిరప, వెల్లుల్లి మిశ్రమం వాడకం: మూడు లేదా నాలుగు కిలోల పచ్చి మిరపకాయలను బాగా దంచి 8 లీటర్ల నీళ్లలో కలపాలి. బాగా దంచిన 400-750 గ్రా. ఎల్లిగడ్డలను, 150-200 మి.లీ. కిరోసిన్‌లో వేసి కలపాలి. ఈ రెండింటిని ఒక రాత్రంతా నానబెట్టాలి. ఈ రెండింటిని కలిపిన మిశ్రమాన్ని కర్రతో కలిపి పల్చటి గుడ్డతో వడగట్టాలి. 50-100 గ్రాముల సబ్బు పొడిని మిరప, ఎల్లిగడ్డల ద్రావణంతో కలిపి సిద్ధం చేసుకోవాలి. దీనిని 50-80 లీటర్ల నీటితో కలిపి ఒక ఎకరా పంటపై చల్లడానికి వాడుకోవచ్చు.

—న్యూస్‌టుడే, పొదిలి

అపరాలలో పల్లాకు తెగులు నివారణ

ఖరీఫ్‌లో ప్రస్తుతం అపరాల పంట పూతదశలో ఉంది. ఈ సమయంలో అధిక ఉష్ణోగ్రత, వర్షాభావ పరిస్థితుల వలన పెసర పంటను రసంపీల్చే తెల్లదోమ ఆశించిందని, ఈ పురుగుల వలన అక్కడక్కడ పల్లాకు తెగులు కనిపిస్తుందని ఆమదాలవలస ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ జి.చిట్టిబాబు, డాక్టర్ ఎం.సురేష్‌కుమార్ సూచించారు.

తెల్లదోమ: తల్లి, పిల్ల పురుగులు ఆకులు అడుగు భాగాన చేరి రసం పీల్చడం వలన మొక్క ఎదుగుదల తగ్గిపోతుంది. ఇది మొక్క తొలిదశలో అధిక నష్టం కలుగచేస్తాయి. ఈ తెల్లదోమ పల్లాకు తెగులు వ్యాప్తిలో కీలక పాత్ర పోషిస్తాయి. దీని వలన మొక్కల ఆకులు పసుపురంగుకు మారి, ఎదుగుదల లేక పూత, కాత మందగిస్తుంది. పొలమంతా పసుపు రంగుకు మారుతుంది.

నివారణ: పల్లాకు తెగులు సోకిన మొక్కలను పీకి పొలం బయటికి చేర్చి తగులబెట్టడం ద్వారా ఈ తెగులు వ్యాప్తిని అరికట్టవచ్చు.



పల్లాకు తెగులు సోకిన పైరు

పసుపు రంగు జిగురు డబ్బాలను పొలంలో ఉంచి పురుగు ఉధృతి గమనించి తగిన చర్యలు చేపట్టాలి. పురుగు తక్కువ స్థాయిలో ఉన్నప్పుడు వేప కషాయం 5 శాతం ద్రావణం పిచికారి చేయాలి. పురుగు ఉధృతి అధికంగా ఉన్నపుడు 300 మి.లీ. క్వినాల్‌ఫాస్ లేదా 400 మి.లీ. ట్రైజోఫాస్ 200 లీటర్ల నీటికి కలిపి ఎకరా విస్తీర్ణంలో పిచికారి చేయాలి. పొలంలోనూ గట్ల పైన కలుపు లేకుండా చూడాలి. మెట్ట పెసరలో నేల తేమ తగ్గిన వెంటనే అంతరకృషి చేయాలి.

—న్యూస్‌టుడే, శ్రీకాకుళం (వ్యవసాయం)